తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
02 మే 2026
పేజీలు : 8
Follow :

# మే 6న మెగా జాబ్ డ్రైవ్ నిర్వహణ

## సుమారుగా 68 సంస్థలతో 3439 ఉద్యోగ అవకాశాలు లభ్యం : కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి,మే 01(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా యువతకు ఉపాధి అవకాశాలను మరింత విస్తరించేందుకు జిల్లా పరిపాలన యంత్రాంగం, టాస్క్ మరియు డీట్ సంయుక్తంగా లిమే 6న వెంకట పద్మ ఎ /సి ఫంక్షన్ హాల్, ఆర్ టి ఓ ఆఫీస్ ఎదురుగా, పెద్దపల్లిలో మెగా జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ డ్రైవ్‌లో సుమారుగా 68 సంస్థలు పాల్గొంటుండగా, సుమారు 3439 ఉద్యోగ అవకాశాలు లభ్యమవుతున్నాయని తెలిపారు. టెలికాం అండ్ కమ్యూనికేషన్, కస్టమర్ సపోర్ట్ ( బి పి ఓ), సేల్స్ & మార్కెటింగ్, డిజిటల్ సర్వీసెస్, ఫీల్డ్ ఆపరేషన్స్ వంటి విభిన్న రంగాల్లో ఈ అవకాశాలు లభించనున్నాయని పేర్కొన్నారు. జిల్లాలోని యువతను పరిశ్రమ అవసరాలకు



అనుగుణంగా సిద్ధం చేయడం, వారికి నేరుగా ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. టాస్క్ మరియు డీట్ ద్వారా ఇప్పటికే శిక్షణ పొందిన పలువురు యువత ఈ తరహా జాబ్ డ్రైవ్‌ల ద్వారా ఉద్యోగాలు సాధించి మంచి స్థాయికి చేరుకున్న విషయం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఎస్ ఎస్ సి ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, ఫార్మసీ, ఇంజనీరింగ్, (ఎం బి ఏ)తదితర అర్హత కలిగిన ప్రతి యువకుడు, యువతి ఈ మెగా జాబ్ డ్రైవ్‌ను ఒక మంచి అవకాశంగా తీసుకుని తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. అభ్యర్థులు తమ రెజ్యూమ్‌లతో హాజరుకావడంతో పాటు, డీట్ పోర్టల్‌లో నమోదు చేసుకుని అప్లై చేయాలని సూచించారు. జిల్లా యువత ఉపాధి పొందడం ద్వారా వారి కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడటమే కాకుండా,జిల్లా సమగ్ర అభివృద్ధికి కూడా దోహదపడుతుందని తెలిపారు. ఈ దిశగా జిల్లా పరిపాలన యంత్రాంగం పూర్తి మద్దతు అందిస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# కార్మిక సోదరులకు మే డే

## శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం పార్టీ నాయకులు



**కరీంనగర్, మే 01 (జనంసాక్షి) :** ప్రపంచ కార్మిక శక్తిని ఏకం చేసిన రోజు మే డే అని దోపిడీ, బానిస బ్రతుకులకు స్వస్తి చెప్పిన రోజు, కార్మిక హక్కుల సాధన సాకారం చేసిన రోజు, కార్మిక హక్కుల కోసం పోరాడి ప్రాణ త్యాగాలు చేసి యోధులను స్మరించుకుంటూ కార్మిక సోదరులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు టిఎన్ టియూసి మాజీ పట్టణ అధ్యక్షులు సానాది ముదిరాజ్ ఆధ్వర్యంలో టీడీపీ పార్లమెంట్ కార్యాలయం లో మే డే వేడుకలు నిర్వహించి ప్రపంచ కార్మిక సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి దామెర సత్యం, పార్లమెంట్ మాజీ జెనరల్ సెక్రటరీ నాగుల బాలగౌడ్, పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షులు సందబోయిన రాజేశం, బీసీ సెల్ మాజీ కార్య దర్శి ఇట్ట మల్లేశం, పట్టణ మాజీ అధ్యక్షులు రొడ్డ శ్రీధర్, పార్లమెంట్ మాజీ అధికార ప్రతినిధి లొంక భాస్కర్ శర్మ, కళ్యాడపు నరేష్, సాధినేని ప్రభాకర్, ఆకుల కాంతయ్య, పెరుమాండ్ల సతీష్ గౌడ్, బి.రాజేంద్రం, సానాది మానస, కీర్తి కనకయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## షానగర్‌లో ఉచిత వైద్య శిబిరం

ప్రారంభించిన సర్పంచ్ శైలజ అశోక్ కుమార్

వార్తా లోపలి పేజీలో

## ఆధునిక సాంకేతిక విధానాలతో వ్యవసాయం చేస్తే మంచి ఆదాయం

వ్యవసాయ శాస్త్రవేత్తలు మాధవి, ప్రీతిక

# కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా ముమ్మరంగా కొనసాగుతున్న తనిఖీలు

## డ్రగ్స్ , అక్రమ కార్యకలాపాలే లక్ష్యం



**కరీంనగర్ బ్యూరో, మే 01 (జనంసాక్షి ) :** కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు నిఘాను ముమ్మరం చేశారు. నగరంలోని గోదాములు, అనుమానాస్పద ప్రాంతాలు, గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్ ఏజెన్సీల వద్ద పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ ఆపరేషన్ కొనసాగుతోంది. ఈ తనిఖీల్లో తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్ సిబ్బంది పాల్గొంటున్నారు. సరిహద్దు ప్రాంతాలు, ప్రధాన కూడళ్ల వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తుల వివరాలను సేకరించి, వారి నేపథ్యాన్ని ఆరా తీస్తున్నారు. గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయాల్లో పార్సిళ్లను, గోదాముల్లో నిల్వ ఉంచిన సరకులను అధికారులు తనిఖీ చేస్తున్నారు. సమాజానికి చేటు చేసే మాదకద్రవ్యాల వినియోగాన్ని, అక్రమ కార్యకలాపాలను ఏమాత్రం సహించబోమని అధికారులు స్పష్టం చేశారు. ఎవరైనా చట్టవిరుద్ధమైన పనులకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు తమ పరిసరాల్లో ఏదైనా అనుమానా స్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

- స్లాబ్ పూర్తయిన ఇళ్లలో వెంటనే గృహప్రవేశాలు నిర్వహించాలి
- లబ్ధిదారులకు ఇసుక కొరత లేకుండా చూడాలి
- అధికారులకు ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి, మే 01 (జనంసాక్షి)** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయా లని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఎంపీడీవోలు, జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మిగతా 3లో



# పది ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం

**మల్లాపూర్,మే 01(జనంసాక్షి):** పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించిన జడ్పిహెచ్ఎస్ సాతారం విద్యార్థులకు శుక్రవారం గ్రామపంచాయతీ పాలకవర్గము ఆధ్వర్యంలో సన్మానించారు. పాఠశాల నుండి 40 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందులో 22 విద్యార్థులు 500కు పై మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. మొదటి టాపర్ శివరాత్రి శ్రావ్య 562, రెండవ టాపర్ లు కడార్ల అమూల్య 553, మొత్కూరి శ్రీమిత 553,మూడవ టాపర్ సంకోజీ సంజన లకు సర్పంచ్ నారాయణ గౌడ్, ప్రధానోపాధ్యాయులు ఎన్. శ్రీహరి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువులలో రాణించడం వలన గ్రామానికి తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు నిలుస్తాయని అన్నారు. పాఠశాలకు ఏ అవసరమైన గ్రామం నుండి



గ్రామ అభివృద్ధి కమిటీ పాలకవర్గ సభ్యులు సహకరిస్తామని అన్నారు. అలాగే మే డే సందర్భంగా గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులను సన్మానించారు?. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భేతి జగన్ రెడ్డి వార్డు సభ్యులు ఊదుగుల శేఖర్, దేవతి ముత్యం, ఓ లేపు పోషాలు, ఆర్మూర్ మమత శ్రీనివాస్, అచ్చ దేవక్క చిన్న రాజం, గ్రామ కార్యదర్శి వినోద్ కుమార్, యువజన సంఘాల జిల్లా అధ్యక్షులు భోద్దు రాజేష్, వీడిసి గ్రామ క్యాషియర్ కుర్మ చిన్నారెడ్డి , గ్రామ పెద్ద మనుషులు, ఉపాధ్యాయ బృందావనం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రామస్వామి కుటుంబానికి బాసటగా హరీష్ రెడ్డి



**గోదావరిఖని, జనంసాక్షి :** స్థానిక సంజయ్ నగర్ కు చెందిన కండె రామస్వామి ఇటీవల ప్రమాదంలో కాలు కోల్పోగా చికిత్స పొందుతూ రెండు రోజుల క్రితం మరణించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి స్పందించారు. పార్టీ నాయకులను మృతుడు రామస్వామి ఇంటికి శుక్రవారం పంపించారు. కుటుంబానికి బాసటగా □ 10, 000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నియోజకవర్గ పరిధిలో నిత్యం ఏదో ఒక ప్రాంతంలో సేవా కార్యక్రమాలు చేస్తూ తనకంటూ ప్రత్యేకతను చాటుకున్నారు. ఇదే క్రమంలో పార్టీ శ్రేణులతో పాటు సామాన్య ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు ఉన్న నేనున్నానంటూ ఆపన్న హస్తం అందిస్తున్నాడు. కుటుంబ పెద్ద ను కోల్పోయిన కుటుంబ సభ్యులను కలిసి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఓదార్చారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఏరియా ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి శంకర్, పార్టీ నాయకులు జాహిద్ పాషా, కోదండ రామాలయం ఆటో యూనియన్ అధ్యక్షుడు బొట్ల శ్రీనివాస్, రామగుండం కార్పొరేషన్ ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు ఈర్ల ఐలయ్య, బీఆర్ఎస్ నాయకులు పల్లె సురేందర్ తదితరులు ఉన్నారు.

## కేంద్రంలోని బిజెపి ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై తిరగబడాలి

**సీపీఎం పట్టణ కార్యదర్శి ఎ.మహేశ్వరీ**



**గోదావరిఖని, జనంసాక్షి:** 140వ మే డే సందర్భంగా శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో గోదావరిఖని సీపీఎం కార్యాలయం, మల్లు స్వరాజ్యం కాలనీలో సీపీఎం జెండాలు ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఎ.మహేశ్వరి హాజరై మాట్లాడుతూ కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారం లోకి వచ్చింది. ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ సామాన్యులపై ఆర్థిక భారాలు మోపుతున్నది. ఉపాధి హామీ పనులను పేదలకు అందకుండా చేస్తున్నది. రైతులకు కనీస గిట్టుబాటు ధర కల్పించడం లేదు. అధిక ధరలతో పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కార్మికులకు వ్యతిరేకంగా తెచ్చిన 4 లేబర్ కోడ్లు రద్దు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. అభివృద్ధి చెందుతున్న భారత దేశం లో కార్మిక వర్గం మళ్ళీ బానిసత్వం లోకి మోడీ ప్రభుత్వం నెడుతుంది. ఎందుకంటే పని గంటల తగ్గింపు పోరాట ఫలితమే 8 గంటలు పని దినం. ఇప్పుడు బిజెపి కేంద్ర ప్రభుత్వం 8 గంటల పని స్థానంలో 12 గంటల పనిదినం తీసుకువచ్చింది. దీన్ని వ్యతిరేకించాల్సిన అవసరం కార్మిక వర్గంపై ఉన్నది.దింతో పాటు ప్రభుత్వ రంగాన్ని ప్రయివేట్ వారికీ అప్పచెప్తుంది ఇది జరిగితే ప్రభుత్వ రంగా సంస్థలు ఉండవు, పర్మినెంట్ కార్మికులు ఉండరు. యజమానులు కార్మికులను ఎప్పుడైనా తీసుకోవచ్చు, ఎప్పుడైనా తీసేయ్యొచ్చు కనీస వేతనాలు అడుగరాదు. అంటే కార్మిక వర్గాన్ని బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రయివేట్, కార్పొరేట్ వ్యక్తులకు కట్టు బానిసలుగా చేయడానికే ఈ 4 లేబర్ కోడ్లు తెచ్చిందని కార్మికులు గ్రహించాలని,భవిష్యత్ పోరాటాలకు కార్మికులు, ప్రజలు సిద్ధం కావాలని సిపిఎం పిలుపునిస్తున్నది. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి, నాయకులు నెర్వట్ల నర్సయ్య,దీప,రాజ్యలక్ష్మి, రమ,నర్సమ్మ,వాసవి,శివ కుమార్, సతీష్ కుమార్, గణేష్, పీర్ మహ్మద్,కృష్ణ, సిహెచ్.ఉపేందర్, పరమేష్,సతీష్, గణేష్,అంజయ్య, మల్లేష్, తిరుపతి,పరమేష్,జె.కొమురయ్య,కుమార్, మధు,రవి,కిరణ్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గన్నేరువరంలో మేడే వేడుకలు

**గన్నేరువరం, మే 1 (జనంసాక్షి):** గన్నేరువరం మండలంలోని అన్ని గ్రామాల్లో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా గన్నేరువరం మండలకేంద్రం లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో హమాలీ సంఘం ఆధ్వర్యంలో కార్మిక జెండాను మునిగంటి రాములు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో వి.కనకయ్య బుర్ర శ్రీను,వి.రవి,ముడికే శ్రీను, మంగారపు రవి,దురుముట్ల మల్లయ్య, వెదిర రాజేందర్,వెదిర మల్లేష్,మాదరి రాజయ్య రైతులు పాల్గొన్నారు.



## ఎన్‌టిపిసి రామగుండంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు



**గోదావరిఖని, జనంసాక్షి:** ఎన్‌టిపిసి రామగుండం ప్లాంట్ ప్రాంగణంలోని మే డే పార్కులో మే 1, 2026న అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని (మే డే) అత్యంత ఉత్సాహంగా, గౌరవప్రదంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (రామగుండం అండ్ తెలంగాణ) చందన్ కుమార్ సమంత సమక్షంలో ఉదయం 8:15 గంటలకు కార్యక్రమం ప్రారంభమైంది. కార్మిక వర్గానికి తమ సంఘీభావం, మద్దతును తెలియజేస్తూ జనరల్ మేనేజర్లు (జిఎంలు) మరియు విభాగాధిపతులు (హెచ్ఓడిలు) అందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ వేడుకలో కార్మికులు అందించిన అమూల్యమైన సేవలకు నివాళులర్పించడంతో పాటు, సంస్థ అభివృద్ధి, విజయాలలో వారి కీలక పాత్రను ప్రముఖంగా ప్రస్తావించారు.ఈ సందర్భంగా ఈడీ (ఆర్ అండ్ టి) మాట్లాడుతూ, అన్ని స్థాయిల ఉద్యోగుల అంకితభావం, పట్టుదల, కృషిని ప్రశంసించారు. ఐక్యత, భద్రత, శ్రేష్ఠత పట్ల నిరంతర నిబద్ధత యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. ఉద్యోగుల సంక్షేమం, సమ్మిళిత వృద్ధిపై ఎన్‌టిపిసి దృష్టిని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు, ఇది వారిలో బలమైన ఐక్యతా భావాన్ని, సామూహిక గర్వాన్ని ప్రతిబింబించింది. ఈ కార్యక్రమం శ్రమ గౌరవాన్ని గుర్తు చేయడంతో పాటు, సహాయక మరియు ప్రగతిశీల కార్య వాతావరణాన్ని పెంపొందించాలనే ఎన్‌టిపిసి నిబద్ధతను బలపరిచింది.ఉద్యోగులందరూ ఉత్సాహంతో, గౌరవంతో మే డే స్ఫూర్తిని స్మరించుకోవడంలో పాల్గొన్నారు.

## ఐఎన్టీయూసీ రీజియన్ సెక్రటరీ టైసన్ శ్రీనుకు "శ్రమ శక్తి అవార్డు"



**గోదావరిఖని, జనంసాక్షి:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రదానం చేసే "శ్రమ శక్తి అవార్డు" ఈ సంవత్సరం ఐఎన్టీయూసీ రీజియన్ సెక్రటరీ టైసన్ శ్రీనుకు లభించింది. కార్మికుల హక్కుల పరిరక్షణలో ఆయన చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం అందజేశారు. ప్రపంచ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా శ్రీను ఈ అవార్డును స్వీకరించారు. ఈ కార్యక్రమానికి పలువురు కార్మిక నాయకులు, ప్రభుత్వ అధికారులు, కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ, ఈ అవార్డు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఇది సింగరేణి కార్మికులకు దక్కిన గౌరవమని పేర్కొన్నారు. అలాగే ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జి. సంజీవ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా కార్మికుల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తానని, వారి హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తానని శ్రీను పేర్కొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో బాలామృతం పంపిణీ చేసిన సర్పంచ్

**జనంసాక్షి గంగాధర మండలం:** కాసారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ వేముల జ్యోతి దామోదర్.పిల్లలకు గర్భవతులకు బాలామృతశీ,పాలు,గుడ్లు,పంపిణీ చేశారు.అనంతరం మాట్లాడుతూ పిల్లలకు పోషకాహారం లోపం లేకుండా అంగన్వాడీ కేంద్రంలో అందించే పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు ప్రతి నెల పిల్లల బరువు ఎత్తు తీసి పోషకాహారం అందించాలని టీచర్ అయాలను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సరిత.ఎఎన్ఎం లత.ఆశా స్వప్న. వార్డ్ సభ్యులు మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సిహెచ్ పిలో హెచ్ఎంఎస్ జెండా ఆవిష్కరణ



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి ఆర్ జి.1 ఏరియా జీడికే వన్ సిహెచ్ పి లో హెచ్ ఎం ఎస్ ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆర్ జి.1 సిహెచ్ పి హెచ్ఎంఎస్ బ్రాంచ్ కోశాధికారి దుర్గం శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెచ్ఎంఎస్ ఆర్జీవన్ ఉపాధ్యక్షులు ఆరెల్లిపోషం హాజరై మేడే జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు.

## అంతర్జాతీయ మేడే సందర్భంగా కండువాలు అందజేసిన గుంటి మహేష్



ఇల్లంతకుంట మే 01(జనం సాక్షి ) ఇల్లంతకుంట మండలంలో మేడే సందర్భంగా జండా ఆవిష్కరణ చేసిన అనంతరం కార్మికులందరికి కార్మిక దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సందర్భంగా హమాలీ కార్మికులందరికీ గుంటి మహేష్ ఆధ్వర్యంలోకండువాలు(తువాలలు) అందచేయటం జరిగింది ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు చక్రాల కార్తీక్. గుంటి అనిల్ హమాలీ కార్మికులందరు పాల్గొన్నారు

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు, వానకాలం 2026 సన్నద్ధత



**గన్నేరువరం, మే 1 (జనంసాక్షి):** వానకాలం సాగుకు రైతులను ముందుగానే సిద్ధం చేయడానికి,సాగులో మెలకువలు, సూచనలు పై అవగాహన కల్పించడానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో " రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" ఏప్రిల్ 27 నుండి మే 23 వరకు కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా శుక్రవారం గన్నేరువరం మండలంలోని గునుకుల కొండాపూర్ రైతు వేదికలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి జగిత్యాల పొలాస విశ్వవిద్యాలయం నుండి శాస్త్రవేత్త డాక్టర్. పి. రవి,కె. రామకృష్ణ శాస్త్రవేత్త రైతులకు యూరియా వాడకం పై అవగాహన కల్పించారు. వానకాలానికి సన్న రకాలు, దొడ్డు రకాలు ఏవి అందుబాటులో ఉన్నాయో వాటి గురించి వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండ్లపల్లి సర్పంచ్ కాల్వ పద్మ కొమురయ్య, మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, ఏఈఓ అనూష రైతులు పాల్గొన్నారు.

## బోధనేతర సిబ్బంది బదిలీలకు

# ఆన్‌లైన్ దరఖాస్తులు

### జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద

**పెద్దపల్లి,మే 01(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా పరిధిలో విధులు నిర్వహిస్తున్న బోదనేతర సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం మరియు డైరెక్టర్, పాఠశాలల విద్య, తెలంగాణ, హైదరాబాద్ గారి ఉత్తర్వుల మేరకు బదిలీల ప్రక్రియ చేపట్టినట్లు జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.



సిబ్బంది సర్వీస్ వివరాలు, ఖాళీల జాబితాను సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పంపించినట్లు ఆమె పేర్కొన్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పంపిన వివరాలను పరిశీలించుకుని, నాలుగు సంవత్సరాలు పూర్తి చేసి తప్పనిసరి బదిలీకి అర్హులైన సిబ్బంది నిర్ణీత షెడ్యూల్ ప్రకారం లిలిమే 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలనిలిలి సూచించారు.అలాగే అభ్యర్థులు లిలిమే 8వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చునిలిలి తెలిపారు. ప్రత్యేక కేటగిరీకి చెందిన సిబ్బంది సంబంధిత ధృవపత్రాలను జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం, పెద్దపల్లిలో సమర్పించాలని ఆమె కోరారు. కావున జిల్లాలోని బోదనేతర సిబ్బంది అందరూ నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని, బదిలీ ప్రక్రియను సకాలంలో పూర్తి చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద ఆ ప్రకటనలో సూచించారు.

# ట్రాక్టర్ ట్రాలీని ఢీకొని యువకుడు మృతి

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ పృథ్విధర్ గౌడ్..

**చిగురుమామిడి మే1(జనంసాక్షి):**
సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కొండరాజుపల్లి గ్రామానికి చెందిన గొడుగు మహేష్(29) గురువారం రాత్రి చిగురుమామిడి మండలం చిన్నముల్కనూర్ గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు ఎస్సై పృథ్వీధర్ గౌడ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ లో ఫైనాన్స్‌లో తన విధులు ముగించుకుని పల్సర్ బైక్ టీజీ36 బి 4496పై తిరిగి ఇంటికి వెళ్తుండగా ముల్కనూర్ సమీపంలో గాగిరెడ్డిపల్లె గ్రామ పరిధిలోని బరిగెలేపల్లేకు చెందిన పిట్టల రమేష్ ట్రాక్టర్ టిఎస్ 02 ఈజెడ్ 0305 డ్రైవర్ అజాగ్రత్తగా,ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా, లైట్లు వేయకుండానే ట్రాక్టర్ యొక్క ట్రాలీ డోర్ తెరిచి ఉంచిన కారణంగా మహేష్ ట్రాలీకి వెనుక నుండి ఢీ కొనడంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.మృతుని తండ్రి గొడుగు రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పృధ్వీధర్ గౌడ్ వివరించారు.







# గ్రామాల్లో ఘనంగా మేడే వేడుకలు

### రిటైర్డ్ హమాలీ కార్మికులకు ఉల్లంపల్లిలో ఘన సన్మానం..

**చిగురుమామిడి మే1(జనంసాక్షి):**
కార్మికుల పోరాటాలు,త్యాగాలు హక్కులను విస్మరించుకునే రోజే మేడే దినోత్సవమని సర్పంచులు జంగా శిరీష వెంకటరమణారెడ్డి,అలువాల శంకర్,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గందే కొమురయ్యలు తెలిపారు.ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మేడే వేడుకలను జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజ అభివృద్ధికి తమ శ్రమతో విశేష సేవలు అందించిన సీనియర్ హమాలీ కార్మికులు శ్రీమూర్తి వీరయ్య, కానవేణి ఎల్లయ్యలకు కాలువలు కప్పి ఘనంగా సత్కరించారు.సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర అమూల్యమని,వారి కష్టపాటు వల్లనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.కార్మికుల సంక్షేమం కోసం అందరూ కలసి పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకలలో జిల్లా అధ్యక్షులు గందె కొమురయ్య,గ్రామ హమాలి సంఘం అధ్యక్షులు శ్రీమూర్తి నర్సయ్య, మాజీసర్పంచ్ కొత్త కైలాసం,వార్డు సభ్యులు కోల ప్రభాకర్,పాల కేంద్రం చైర్మన్ పత్తేం రవీందర్,పుట్ట మహేష్,ఎలగందుల సంపత్, ఎలగందుల రాజు,గందే రాజయ్య,గిరివేని సంపత్,జెరిపోతుల శ్రీనివాస్ మౌరపు శ్రీనివాస్, కోల తిరుపతి,పుప్పాల సత్తయ్య,అలువాల సమ్మయ్య, కనవేణి నారాయణ,పత్తేం రాజేషం,ఎనగందుల పోచయ్య, చట్ల రమేష్, ఆరెపల్లి తిరుపతి, కానవేని మల్లయ్య, రాగుల లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లును తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**ఎల్లారెడ్డిపేట, మే 01, (జనంసాక్షి)**
:ఎల్లారెడ్డిపేట మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలోని శ్రీ సాయి ఇండ్రస్టీస్ రైస్ మిల్లును అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తిమ్మాపూర్ గ్రామంలోని రైస్ మిల్లులో తనిఖీ చేసి ధాన్యం దిగుమతి, ఇతర అంశాలపై ఆరా తీశారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని వెంట వెంటనే దించుకొని లారీలు వద్ద కొనుగోలు కేంద్రాల వద్దకు పంపించాలని సూచించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ వెంట ఎల్లారెడ్డిపేట మండల తహశీల్దార్ సుజాత ఉన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు

# వేగవంతం చేయాలి

మాట్లాడుతూ . స్లాబ్ పూర్తయిన, నిర్మాణం పూర్తి దశకు చేరుకున్న ఇళ్లలో వెంటనే లబ్ధిదారులతో గృహప్రవేశాలు నిర్వహించా లని సూచించారు. శాంక్షన్ అయిన అన్ని గృహాలకు తక్షణమే మార్కౌట్ ఇవ్వాలని, మార్కౌట్ పూర్తయిన గృహాలకు బేస్‌మెంట్ పనులు వేగంగా పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు అవసరమైన ఇసుక సరఫరాలో ఎటువంటి కొరత లేకుండా లబ్ధిదారులకు సులభంగా అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ లక్ష్యం ప్రకారం ప్రతి అర్హుడికి ఇల్లు అందేలా చూడాలని, ఏ దశలోనూ పనులు ఆలస్యం కాకుండా ఎంపీడీవోలు, ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.అదేవిధంగా ప్రతి మండలంలో ఒక హాస్టల్‌ను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) మధుమోహన్, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి విజయపాల్ రెడ్డి, ఎంపీడీవోలు, ఎంపీవోలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# బాన్సువాడ కోఆప్షన్ ఎన్నికల్లో కాంగ్రెస్ హల్‌చల్

### చివరి రోజు భారీగా దరఖాస్తులు

**బాన్సువాడ మే 1 (జనంసాక్షి)**
బాన్సువాడ మున్సిపల్ కోఆప్షన్ ఎన్నికల దరఖాస్తుల చివరి రోజున బాన్సువాడలో కాంగ్రెస్ పార్టీ చురుకుదనం ప్రదర్శించింది. పార్టీ తరఫున ఎంపికైన అభ్యర్థులు కాసుల రోహిత్, మొహమ్మద్ మజీద్ (ముజ్జు), కొర్ల ప్రతిమ, నరేష్ రెడ్డి, కమర్ సుల్తానా గౌస్‌లు అధికారికంగా తమ నామినేషన్లు దాఖలు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో రాజకీయ వాతావరణం ఉత్కంఠభరితంగా మారింది.దరఖాస్తుల సమర్పణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని అభ్యర్థులకు మద్దతు తెలిపారు. చైర్మన్ ఏర్వాల కృష్ణారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నార్ల రవీందర్, గురు వినయ్ కుమార్ స్వామి, తాడ్కోల్ సొసైటీ మాజీ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్, మాజీ కౌన్సిలర్ నార్ల నందకిషోర్, మున్సిపల్ కౌన్సిలర్ అబ్దుల్ కాలేకే, హకీమ్, రమేష్ కాటికే, జంగం రాజు, నాగేష్, రుక్మిణి, మాజీ వార్డు సభ్యులు సలీం, కొత్త అశోక్ తదితరులు హాజరై అభ్యర్థులను ప్రోత్సహించారు.

# రాముని గుండాల కొండపై వైభవంగా శ్రీవారి కళ్యాణ మహోత్సవం

**గోదావరిఖని, జనంసాక్షి:**
పవిత్రమైన వైశాఖ శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకొని, శ్రీరామ పాదక్షేత్రం “రాముని గుండాల కొండ”పై ప్రకృతి ఒడిలో స్వయంభువుగా వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ 20వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలలో భాగంగా ఈ రోజు ఆలయ సన్నిధిలో శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది.

**కళ్యాణ వేడుక విశేషాలు:**

భక్తుల తాకిడి: ఈ పవిత్ర కళ్యాణాన్ని వీక్షించేందుకు, పాల్గొనేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం భక్తజన సంద్రమై ‘గోవింద’ నామస్మరణతో మారుమోగింది.

సేవా కార్యక్రమాలు: భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సింగరేణి స్కౌట్ అండ్ రోవర్స్ సభ్యులు క్రమశిక్షణతో విశేష సేవలందించారు.

సాంస్కృతిక ప్రదర్శనలు: శ్రీవారి సేవలో మహిళా కోలాట బృందాల కోలాట ప్రదర్శనలు, భజన మండళ్ల సంకీర్తనలు భక్తులను ఆధ్యాత్మిక పారవశ్యంలో ముంచెత్తాయి.

అన్నదానం: కళ్యాణానంతరం భక్తులందరికీ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాల పంపిణీతో పాటు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

**ఆధ్యాత్మిక వాతావరణం:**
వైశాఖ పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన ఈ 20వ వార్షికోత్సవ వేడుకలు భక్తులలో అపారమైన భక్తి భావాన్ని నింపాయి. ఆలయ కమిటీ వారు భక్తులకు సముచిత ఏర్పాట్లు చేయడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మేడి తిరుపతి, శివ ప్రసాద్, గున్నాల శ్రీనివాస్ గంగాధర్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# 140వ మేడే పోరాట స్ఫూర్తితో లేబర్ కోడుల రద్దుకై పోరాటాన్ని తీవ్రతరం




**గోదావరిఖని, జనంసాక్షి :** 140వ మేడే పోరాట స్ఫూర్తితో లేబర్ కోడ్ల రద్దుకు పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని తెలంగాణ రాష్ట్ర ఐ ఎఫ్ టి యు అధ్యక్షులు ఐ.కృష్ణ అన్నారు. 140వ "మే డే" సందర్భంగా ఐ ఎఫ్ టీ యు పెద్దపల్లి జిల్లా కమిటీ. ఆధ్వర్యంలో మేడే జెండాల ఆవిష్కరణ చేయడం జరిగింది. గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయం వద్ద రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, బొగ్గు గనులు. 2. ఇంక్లైన్ వద్ద జిల్లా అధ్యక్షులు ఈ నరేష్,2ూా. ఇంక్లైన్ వద్ద ఈదునూరి రామకృష్ణ,11 ఏ. గని వద్ద పెరిక మొండయ్య,5.ఇంక్లైన్ వద్ద జీ మల్లేశం,7 ాజ్యూ వద్ద ఎం కొమరయ్య,1.ఇంక్లైన్ వద్ద ఎస్ ప్రసాద్, మరియు వివిధ బస్తీలలో సీ ఎస్ పి కాలనీలో కొండ్ర మొగిలి,కాకతీయ నగర్ లో ఐ రాజేశం,విట్టల్ నగర్ ఎం దుర్గయ్య,విట్టల్ నగర్ 2. చింతల శేఖర్ ,సీతానగర్ లో కే ఎల్లయ్య, ప్రశాంతి నగర్ లో గొట్టే వెంకన్న, గంగానగర్ లో ఎడ్ల రవి కుమార్, గంగానగర్ 2. రేణిగుంట్ల సదానందం, చంద్రశేఖర్ నగర్ లో సాగల రాజేశ్వరరావు,మల్లికార్జున నగర్ లో పోగుల శేఖర్, మొత్తం. 16.మేడే జెండాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు ఐ. కృష్ణ.లి మాట్లాడుతూ.. అమెరికాలోని చికాగో నగరంలో 8.గంటల పని దినం అమలుకై, మెరుగైన పరిస్థితులు కావాలని పెట్టుబడి దారుల శ్రమ దోపిడికి వ్యతిరేకంగా 1886.లో "హే మార్కెట్" వద్ద పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్న కార్మికులపై అక్కడి ప్రభుత్వం జరిపిన కాల్పుల్లో 8 మంది కార్మిక నాయకులు మరణించడం జరిగిందని కార్మికుల రక్తతర్పణలతో ప్రపంచవ్యాప్తంగా 8 గంటల పని దినం అమలవుతుందని అన్నారు.నాటి నుంచి నేటి వరకు కార్మిక వర్గ పోరాట దినంగా పాటిస్తున్నామని నేడు కార్మిక వర్గంపై ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న పని భారానికి, పని గంటలు పెంపుకి, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. మోడీ ప్రభుత్వం భారత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను,దేశ సంపదను పెట్టుబడి దారులకు అప్పజెప్పే కుట్ర చేస్తుందన్నారు. కార్మికులందరికీ పి.యప్, ఈఎస్ఐ చట్టాలను అమలు చేయాలని, కనీస వేతనం 30 వేల ఇవ్వాలని నాలుగు లేబర్ కోడులను రద్దుచేసి పాత కార్మిక చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. దేశంలో కూడా ఇటీవల మానేసర్,గుజరాత్, రాజస్థాన్ లాంటి తదితర ప్రాంతాల్లో చికాగో కార్మికులు అందించిన పోరాటాల వెలుగులో జరిగిన ఉద్యమాలే అని అన్నారు."140 వ మేడే" అమరవీరుల పోరాట స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడుల రద్దుకై ఉద్యమాలను తీవ్ర తరం చేయాలనీ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు నరేష్, యు ప్రభాకర్ ,ప్రేమ్ కుమార్, కంపెల్లి మల్లేశం,విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి, కోట లక్ష్మి, శివరాత్రి కొమరయ్య, ఇనుముల బానయ్య, సమ్మయ్య. దుర్గ, మధుర, డి లక్ష్మి.తదితరులు పాల్గొన్నారు.

# దేవసాని బిక్షపతికి ప్రతిష్టాత్మక శ్రమ శక్తి అవార్డు



**గోదావరిఖని, జనంసాక్షి:** తెలంగాణ ప్రభుత్వం ప్రతి యేట ప్రతిష్టాత్మకంగా ప్రదానం చేసే "శ్రమ శక్తి అవార్డు" ఈసారి గోదావరిఖని ప్రాంతానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, సీనియర్ ఐఎన్టీయూసీ ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి దేవసాని బిక్షపతికి లభించింది.కార్మికుల హక్కుల పరిరక్షణలో ఆయన చేసిన విశిష్ట సేవలకు గాను ఈ అవార్డును ప్రదానం చేశారు.ఈ అవార్డును రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ,గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి బిక్షపతి కి అందజేశారు.2007 సంవత్సరం లో అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న వైయస్సార్,కార్మిక శాఖ మంత్రిగా ఉన్న గడ్డం వినోద్ కుమార్ దేవసాని బిక్షపతికి ప్రతిష్టాత్మక శ్రమ శక్తి అవార్డు ను అందజేశారు.కాంట్రాక్ట్ కార్మికులు, ఔట్సోర్సింగ్ కార్మికుల కోసం వారి హక్కుల సాధన కోసం బిక్షపతి చేస్తున్న సేవలకు గాను రెండు సార్లు శ్రమ శక్తి అవార్డు గ్రహీతగా అవార్డులుపొందడం పట్ల కార్మిక వర్గం హర్షం వ్యక్తం చేస్తుంది.ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డును అందజేయడం విశేషం.ఈ కార్యక్రమంలో పలువురు కార్మిక నాయకులు, ప్రభుత్వ అధికారులు,కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్రమంత్రికి సమాచారం ఇవ్వరా..!

## అధికారులపై మండిపడ్డ బిజెపి రాష్ట్ర నాయకుడు రామకృష్ణ



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 1 (జనంసాక్షి)** చెరువుల సుందరీకరణ చేపడుతున్న క్రమంలో కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి అధికారులు సమాచారం ఇవ్వక పోవడంపై భాజపా రాష్ట్ర నాయకుడు ప్రతాప రామకృష్ణ మండిపడ్డారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకం అమృత్ 2 లో భాగంగా భారతదేశం లోని మొత్తం చెరువుల సుందరీకరణ పనులకు 50 శాతం వాటా చెల్లిస్తుందన్నారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి చెరువు సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే, విప్ అది శ్రీనివాస్ కేంద్రమంత్రి బండి సంజయ్ ని పిలువక పోవడాన్ని తప్పుపట్టారు.రెండు కోట్ల 70 లక్షలతో చేపట్టనున్న ఈ పనుల్లో కేంద్ర ప్రభుత్వం సగం నిధులను మంజూరు చేసినదన్నారు.శంకుస్థాపనకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కనీసం సమాచారం ఇవ్వలేదని, ఇ విషయాన్ని సంబంధిత అధికారులను అడగ్గా వారు పొంతనలేని సమాధానం చెప్పారన్నారు.ఇక ముందు జరిగే పనులకు కేంద్ర మంత్రికి సమాచారం ఇవ్వాలని,గురువారం జరిగిన సంఘటనపై విచారణ జరిపి అధికారులపై చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట కౌన్సిలర్లు కుమ్మరి శంకర్, కొండ్లెపు ముత్యం,భాజపా నాయకులు సంటి మహేష్, రేగుల మల్లికార్జున్, పిన్నింటి హనుమాన్లు, నామాల శేఖర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# కార్మికుల శ్రమ దేశ అభివృద్ధికి పునాది

## చల్ల హరిశంకర్



**కరీంనగర్ టౌన్ మే 1 ( జనం సాక్షి )** మేడే సందర్భంగా నగరవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ముఖ్య అతిథులుగా హాజరై గులాబీ జెండాను ఆవిష్కరించి కార్మికులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగడంలో కార్మికుల శ్రమ ఎంతో కీలకమని అన్నారు. చికాగో నగరంలో అమరులైన కార్మికుల స్మారకార్థం మేడే దినోత్సవం ఏర్పడిందని తెలిపారు. నగరంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు బొంకూరి రాములు, ఆటో డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, హమాలీ సంఘం నాయకత్వంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని ఉత్సాహంగా మేడే జరుపుకున్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్మికుల సంక్షేమం కోసం చేపట్టిన పలు కార్యక్రమాలను నాయకులు ఈ సందర్భంగా గుర్తుచేశారు.

# మెట్‌పల్లిలో ఘనంగా 140వ మేడే వేడుకలు

- పతాకావిష్కరణ చేసిన ఎశమేని గణేష్
- కార్మిక హక్కుల సాధనకే మేడే స్ఫూర్తి
- మేడేను ప్రభుత్వ అధికారికంగా నిర్వహించడం అభినందనీయం



**మెట్ పల్లి మే 1( జనం సాక్షి )** మెట్‌పల్లి పట్టణంలోని వెల్లుల్ల రోడ్‌లో జగిత్యాల జిల్లా ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 141వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ఎశమేని గణేష్ మేడే పతాకాన్ని ఆవిష్కరించి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎండి ఉస్మాన్‌తో కలిసి సీనియర్ కార్మికులను శాలువాలతో సన్మానించి వారి సేవలను కొనియాడారు. పతాకావిష్కరణ అనంతరం డీజే ఏర్పాటు చేసి కార్మికులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ పట్టణ ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కార్మిక ఐక్యతను ప్రతిబింబిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా ఎశమేని గణేష్ మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల హక్కుల కోసం జరిగిన చారిత్రాత్మక పోరాటాల ఫలితమే మేడే అని పేర్కొన్నారు. ఎనిమిది గంటల పని విధానం, సముచిత వేతనం, కార్మిక సంక్షేమం వంటి హక్కులు అనేక త్యాగాల ఫలితంగా సాధించబడినవని గుర్తు చేశారు. కార్మిక సంక్షేమానికి ప్రతీకగా నిలిచిన మేడే వేడుకలను ప్రభుత్వం అధికారికంగానిర్వహించడంఅభినందనీయమని అన్నారు. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మిక హక్కులను బలహీనపరిచే ప్రమాదం ఉందని, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు అందాల్సిన సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు కావాలని, అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. మేడే కేవలం ఒక వేడుక మాత్రమే కాదని, కార్మిక ఐక్యతకు, హక్కుల పరిరక్షణకు, సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రతీక అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు, హమాలీ సంఘం ప్రతినిధులు, భవన నిర్మాణ కార్మికులు, మహిళా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిరికొండలో సత్యశోధక్ పాఠశాలలో

# విజేతలకు ఘన సత్కారం

### విద్యార్థులు ప్రణాళికతో కృషి చేస్తే విజయాలు సులభం ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య.




**సిరికొండ, మే 1 (జనం సాక్షి):** సిరికొండ మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో ఎస్.ఎస్.సి--2026 ఫలితాలలో విశిష్ట ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య మాట్లాడుతు విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి పదవ తరగతిలో ఉన్నత మార్కులు సాధించడం అభినందనీయమని, లక్ష్యసాధన కోసం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తే విజయాలు సులభం అవుతాయని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అన్నారు. ఎస్.ఎస్.సి 2026 ఫలితాలలో విశిష్ట ప్రతిభ కనబరిచిన సత్యశోధక్ పాఠశాల విద్యార్థులను పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం అభినందించడమైనది. పాఠశాలకు చెందిన కె. శ్రీనిధి 576, డి. శ్రీజ 572, కె. హర్షిత్ 571, ఎ. శ్రీకాంత్ 570, లతో పాటు 550 మార్కులకు పైగా సాధించిన 36 మంది విద్యార్థులకు ప్రత్యేక జ్ఞాపికలను అందించి సత్కరించడమైనది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన సామర్థ్యాన్ని గుర్తించి దానిని మెరుగుపరుచుకోవాలని, చదువుతో పాటు మంచి విలువలను అలవరచుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఉన్నత విద్యలో రాణించి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం, క్రమశిక్షణతో చదవడం, గురువుల మార్గదర్శకత్వాన్ని పాటించడం విజయాలకు సోపానాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని విజేతలను అభినందించడమైనది.

# ఏఐటియుసి నేత గట్టయ్య జీవిత చరిత్ర పై పాటల సిడి ఆవిష్కరణ

## - జీవితాంతం కార్మికుల హక్కుల కోసం పోరాడిన నిస్వార్ధ కార్మిక నాయకుడు గట్టయ్య..

**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి మాజీ అధ్యక్షులు వై.గట్టయ్య జీవిత చరిత్ర ఆధారంగా ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో పాటల సి.డి ని పవర్ హౌజ్ కాలనీ లోని గట్టయ్య ఇంటి వద్ద సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. శుక్రవారం మేడే సందర్భంగా ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ గట్టయ్య జీవిత చరిత్ర పై కవి, రచయిత, భూపాలపల్లి ఏఐటియుసి బ్రాంచి కార్యదర్శి మోటపలుకుల రమేశ్ సహకారం తో ఈ పాట రచించి విడుదల చేయడం జరిగిందని దినేష్ పేర్కొన్నారు. సి.డి ని ఆవిష్కరణ చేసిన కనకరాజు మాట్లాడుతూ కామ్రేడ్ గట్టయ్య గారి జీవిత చరిత్ర ఆధారంగా పాట ను తయారు చేయించి నాతో ఆవిష్కరణ చేయించడం సంతోషం కలిగించే విషయమని, గట్టయ్య సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి లో వివిధ రకాల పదవులు చేపట్టి కార్మిక వర్గం కోసం కృషి చేశారని ఆయన కొనియాడారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ మంచికి మారుపేరు నీతికి నిజాయితికి చిరునామా గట్టయ్య అని అతి చిన్న స్థాయి నుండి పార్టీలో యూనియన్ లో అంచెలంచెలుగా ఎదిగిన నాయకులు వారిని చూసి ఎంతోమంది స్ఫూర్తి తీసుకొని పార్టీలో యూనియన్ లో పనిచేస్తున్నారని, అయన జీవితాంతం కార్మికుల హక్కుల కోసం పోరాడారని నిస్వార్ధ నాయకుడని పేర్కొన్నారు. అనంతరం కార్మికుల సమస్యలు కోసం గత రాష్ట్ర ప్రభుత్వాల ముఖ్యమంత్రులతో చర్చించిన ఫోటో గ్యాలరితో మెమోంటో అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్



కుమార్, అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.లెనిన్, ఏఐటియుసి నాయకులు జి.విజయ్ కుమార్, గట్టయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అత్యవసర సమయంలో రక్తదానం

**జనం సాక్షి రాయికల్ :** గర్భిణీకి రక్తదానం చేసిన ఎమ్మార్పీఎస్ రాయికల్ మండల అధ్యక్షులు దొబ్బల వేణుగోపాల్ ధర్మపురి గ్రామానికి చెందిన సుమలత ధర్మపురి ఆరోగ్య హాస్పిటల్ లో డెలివరీ కోసం అడ్మిట్ అయ్యారు. రక్తం చాలా తక్కువ ఉండటంతో గ్రూప్ లో మెసేజ్ చూసి మాకు రక్తం అత్యవసరం అనీ చెప్పగానే వెంటనే స్పందించి రక్తదానం చేసినటువంటి ఎమ్మార్పిస్ రాయికల్ మండల అధ్యక్షులు దొబ్బల వేణుగోపాల్ కి కృతజ్ఞతలు తెలిపారు.



# సిరికొండ గ్రామంలో ఘనంగా హిందు సమ్మేళనం



**కథలాపూర్ మే 1(జనంసాక్షి)** కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో హిందూ మహా సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. హిందు ధర్మ పరిరక్షణ కోసం హిందువులంతా సంఘటితం కావాలని కోరారు. హిందు జీవన విధానాన్ని ప్రతి హిందువు ఆచరించాలని విశ్వాత్మానందగిరి కోరారు. కార్యక్రమంలో ఏలికట్టే మహేందర్, దొప్పల షాలిని, ముదాం రవీందర్, మధుసూదన్ ,మహిళలు గ్రామస్థులు పాల్గొన్నారు.



# గుర్తు తెలియని వ్యక్తి మృతి

**మల్యాల మే 1 (జనంసాక్షి)** కొండగట్టు గుట్టమీద గల పార్కింగ్ స్థలం పక్కన శుక్రవారం ఉదయం 8:30 గంటల సమయంలో నూతనంగా నిర్మించిన రేకుల షెడ్డులో ఒక గుర్తుతెలియని మగ వ్యక్తి వయస్సు అందాజా (45-50) సంవత్సరాల మధ్య గల వ్యక్తి చనిపోయి ఉన్నాడని,మృతుడు భిక్షాటన చేస్తూ నివసించేవాడని అతను ఆకలితో లేదా వడ దెబ్బ తగిలి చనిపోయి ఉండవచ్చని ముత్యంపేట గ్రామపంచాయతీ సిబ్బంది మిట్ట స్వామి ఇచ్చిన దరఖాస్తు ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.





# ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసిన ఎమ్మెల్యే సత్యం

**మల్యాల మే 1 (జనంసాక్షి)** మండలం కేంద్రంలోని పందిరి సుజాత రవీందర్ ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం పాల్గొని నూతన వస్త్రాలను అందించి తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికి సొంతింటి కలను నెరవేరుస్తామని ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ వినయ్,మాజీ ఎంపీపీ శోభ రాణి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి పలువురు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# సమాజంలో నిజమైన హీరోలు శ్రామికులే

## ❑ ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్..

**ఆర్మూర్,మే 1(జనంసాక్షి):** సమాజ నిర్మాణంలో అసంఘటిత శక్తిగా నిజమైన హీరోలు శ్రామికులే అని ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ అన్నారు.మే డే ను పురస్కరించుకుని వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు గౌరవ సూచకంగా ఆర్మూర్ పట్టణంలోని ఈఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజ శేఖర్ మాట్లాడుతూ కార్మికులకు ఎనిమిది గంటల పని కోసం పోరాడిన మహనీయు లను స్మరించుకున్నారు.ఎర్ర జెండాను కార్మికుల శక్తికి గుర్తుగా ఉంటుందన్నారు. కార్మికుల గొప్ప మానవతా హృదయం శ్రమలోనే ఉందన్నారు.అందరి జీవితాలు సౌఫల్యంగా ఉండడంలో శ్రామికులే ముఖ్య పాత్ర పోషిస్తారన్నారు. కార్మికుల శక్తిని ప్రభుత్వాలు గుర్తించి తగు విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ని ఓటు అనే ఆయుధాన్ని సవ్యంగా ఉపయోగించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఈఆర్ ఫౌండేషన్ సభ్యులు రాంప్రసాద్,నూకాల శేఖర్,నారా గౌడ్,విటోభ శేఖర్, రజనీస్, కార్నతం నవీన్,ఇసాక్ ఉద్దీన్, హైమద్, వివిధ రంగాల కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలకు గౌరవ కిరీటం 582 మార్కులతో సుదీప్తి జిల్లా టాప్..

సిరికొండ మే 1 (జనం సాక్షి ). సిరికొండ మండలంలోని జెడ్పీహెచ్ఎస్ హై స్కూల్ ఈ సంవత్సరం గాూఅ ఫలితాల్లో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎం. సుదీప్తి 582 మార్కులు సాధించి మండల టాపర్గా నిలవడమే కాకుండా, నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ పాఠశాలలలో జిల్లా టాపర్గా నిలిచి పాఠశాలకు గర్వకారణమైంది.ఇక 550కి పైగా మార్కులు 9 మంది విద్యార్థులు సాధించడం విశేషం. పాఠశాల 100 శాతం ఉత్తీర్ణతను నమోదు చేసి మరొకసారి తన ప్రతిభను చాటుకుంది.ఈ విజయాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి గారిని, జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) గారిని కలిసి విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల ప్రతిభను కొనియాడుతూ వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లెల సాయి చరణ్ గారు, ఉపసర్పంచ్ శోభన్ గారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ గారు, ఉపాధ్యాయులు, అలాగే వీడీసీ ఉపాధ్యక్షులు రామస్వామి గౌడ్ గారు పాల్గొన్నారు.విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకం, తల్లిదండ్రుల సహకారంతో ఈ విజయాన్ని సాధించినట్లు పాఠశాల వర్గాలు తెలిపాయి.



# రాఘవపేటలో రైతులకు అందుబాటులోకి కొనుగోలు కేంద్రం

**రాఘవపేట గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కూతున డా.కల్వకుంట్ల సంజయన్న**



**మల్లాపూర్, మే 01 (జనంసాక్షి)**
మండలంలోని రాఘవపేట గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు చేసే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ తోట శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళారులకు నమ్మి మోసపోవద్దని కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మద్దెల నర్సయ్య, విడిసి చైర్మన్ అడ్వాల మల్లేష్,వైస్ చైర్మన్ మైలారపు లక్ష్మీ నర్సయ్య,మార్కెట్ డైరెక్టర్ గురిజెలా గంగారెడ్డి బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సుద్దు రాజు కుమార్ నాయకులు గురిజెలా నర్సయ్య, శ్రీరాముల సురేష్, నర్సయ్య,రాజారెడ్డి, లింగారెడ్డి మరియు వార్డ్ సభ్యులు,మహిళలు,అధికారులు రైతులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన పదవ తరగతి టాపర్లకు సన్మానం

**మల్లాపూర్ మే01 (జనంసాక్షి)**
ప్రభుత్వ స్కూల్లో చదివిన టాపర్లుగా వచ్చిన విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. మల్లాపూర్ మండలంలోని మోడల్ స్కూలు మరియు జెడ్పి స్కూల్ నందు అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లాకిసాన్ సెల్ అధ్యక్షులు పెలాల జలపతి రెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు అభిమానులు వీరందరి ఆధ్వర్యంలో విద్యార్థి విద్యార్థులకు సాలువలతో సన్మానం చేసి స్వీట్లు తినిపించడం జరిగింది . ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## చికాగో కార్మిక అమరుల స్ఫూర్తితో పాలకవర్గ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

**ఏఐకెఎంఎస్ బోధన్ మండల అధ్యక్షులు చిన్న పర్వయ్య**



**బోధన్, మే 1 ( జనంసాక్షి ) :**
సీపీఐ ఏంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ,అనుబంధ ప్రజా సంఘాలు అయినా ఎఐకెఎంఎస్, ఇఫ్టు ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని అంబేద్కర్ కాలనీ చౌరస్తాలో, మున్సిపాలిటీ కార్యాలయం ముందు, అనిల్ టాకీ చౌరస్తా, బోధన్ మండలం ఉట్ పల్లి గ్రామంలో 140 వ మేడే సందర్భంగా సుత్తి కొడవలి గుర్తుతో ఉన్న ఎర్రజెండాను ఎగర వేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎల్. చిన్న పర్వయ్య మాట్లాడుతూ, పని గంటల తగ్గింపు కోసం ,శ్రమకు తగ్గ వేతనం కోసం చికాగో కార్మికులు పోరాడి ప్రాణాలు కోల్పోయారని వారి రక్తం మడుగులో నుంచి ఎత్తిందే ఈ ఎర్రజెండా అని ఎర్రజెండా నేతృత్వంలో దేశంలో కార్మికుల ,రైతు కూలీల హక్కులకై అనేక పోరాటాలు జరిగాయని వారు పేర్కొన్నారు.. దిక్కుమొక్కు లేని జనానికి ఎర్ర జెండా బాసటగా నిలిచిందని వారు అన్నారు భూమిలేని నిరుపేదలకి భూ పోరాటాల ద్వారా లక్షల ఎకరాల భూములను నిరుపేదలకు పంచిందని వారు గుర్తు చేశారు ,అట్లాగే కార్మికుల కోసం పోరాడి అనేక చట్టాలను రూపొందించేలా ఎర్రజెండా కృషి చేసిందని వారు పేర్కొన్నారు పోరాటాలకు త్యాగాలకు ముందుండి నిలబడుతుందన్నారు దేశంలో మోడీ ప్రభుత్వం కూలీల ఉపాధిని నిర్వీర్యం చేయడం కోసం ఉపాధి హామీ చట్టాన్ని మార్పులు తెచ్చి రైతు కూలీల పొట్ట కొడుతున్నాడని, కార్మికులు సాధించిన చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చాడని చికాగో కార్మికుల స్ఫూర్తితో కార్మికులు -కర్షకులు ఏకమై పాలకవర్గ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమిదించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ అనుబంధ ప్రజా సంఘాల నాయకులు ఆర్ గౌతమ్ కుమార్ సూర్య విట్టల్ భూమయ్య పేరోళ్ల పోశెట్టి సుధాకర్ రషీద్ సమీర్ ప్రకాష్ జయరాం లక్ష్మణ్ రఘు, ప్రతాప్ గంగారాం లావణ్య సాయక్క తదితరులు పాల్గొన్నారు.

## సాలూర మండలంలో ఘనంగా మేడే వేడుకలు

**బోధన్, మే 1 ( జనంసాక్షి ) :**
సాలూర మండలంలోని సాలూర, తగ్గెల్లి గ్రామాలలో శుక్రవారం అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం, టీ యూ సీ ఐ ల ఆధ్వర్యంలో సాలూర బస్టాండ్ చౌరస్తా వద్ద మేడే సందర్భంగా ఎర్రజెండాను ఎగురవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు కార్మికులకు తీరని నష్టాలు చేస్తాయని వాటిని రద్దు చేయాలని, ఇజ్రాయిల్ అమెరికా ఇరాన్ పై చేస్తున్న యుద్ధాన్ని వ్యతిరేకించాలని యుద్ధం పేరుతో ధరలను పెంచి దేశ ప్రజల అందరి పైన భారం మోపడాన్ని ఖండిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మన్న, ఈరయ్య, శంకర్,ఏఐపి కె ఎం ఎస్ జి.దేవయ్య, సిహెచ్ రమేష్, లాలయ్య, గంగాధర్, సాయిబాబా, లాలు, పి. శంకర్, సలీం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మేడే వేడుకలు



**ముత్తారం మే 01 (జనంసాక్షి) :**
ముత్తారం మండల కేంద్రం తోపాటు 15 గ్రామ పంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాలలో శుక్రవారం వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు.పోతారం గ్రామపంచాయతీ కార్యాలయం పరిధిలో పారిశుద్ధ్య కార్మికులు సిఐటియు జెండాను ఆవిష్కరించి మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. కార్మికులు ఐక్యంగా ఉన్నప్పుడే పోరాటాలతో తమ సమస్యలను పరిష్కరించుకోగలుగుతారని తెలియజేశారు. అదేవిధంగా మండల హమాలీ, తాపీ మేస్త్రి యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హమాలీ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్స్, హమాలీ,పారిశుద్ధ్య కార్మికులు,తాపీ మేస్త్రి నాయకులు వివిధ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బొర్ర వినాయక ఆలయం వద్ద అన్నదానం



**ఎడపల్లి, మే 1 ( జనంసాక్షి ) :**
ఎడపల్లి మండల కేంద్రంలోని బొర్ర వినాయక ఆలయం వద్ద శుక్రవారం ఆలయ 13వ వార్షిక వేడుకలను పురస్కరించుకొని ఆలయ కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతినిధి పెరుక బాబు కిరణ్ మాట్లాడుతూ, గత 12 సంవత్సరాల నుండి బొర్ర వినాయక ఆలయంలో అన్నదాన కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయన్నారు. అందులో భాగంగా ఈ యేడాది కూడా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు 13వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రామచందర్, ఆలయ ప్రతినిధులు పెరుక బాబు కిరణ్, మాణిక్యం, శంకర్, రవి, శ్రీనివాస్, శ్రీకాంత్, గ్రామస్తులు పేట గంగాధర్, నీలకంఠ, కేసరి రమణ గౌడ్, మొద్దోల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

## శ్రామిక శక్తి అవార్డు అందుకున్న కోట రవీందర్ రెడ్డి

**రామగిరి, ( జనంసాక్షి ) :**
మే డే సందర్భంగా సింగరేణిలో సుదీర్ఘకాలంగా సేవలందిస్తూ, కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తూ కార్మిక నేతగా గుర్తింపు పొందిన కోట రవీందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక "శ్రామిక శక్తి అవార్డు"కు ఎంపికయ్యారు. ఈ అవార్డును హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి వేదికగా రాష్ట్ర కార్మిక మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా శుక్రవారం అందుకున్నారు. ఈ సందర్భంగా కోట రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. శ్రామిక శక్తి అవార్డు అందుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ గౌరవానికి కారణమైన రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, మినిమమ్ వేజ్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ కి , కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు, ఐఎన్టీయూసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. కార్మిక రంగంలో ఇప్పటివరకు చేసిన పోరాటాలు కార్మికుల సమస్యల పరిష్కారానికి దోహదపడ్డాయని, ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా కార్మికుల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



# కమనీయం..రమణీయం శ్రీవెంకటేశ్వరుడు కళ్యాణం

- గోవింద నామస్మరణతో మార్మోగిన వెంకన్న ఆలయ ప్రాంగణం..
- ముత్యాల తలంబ్రాలతో వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ వేడుకలు





**చిగురుమామిడి మే1(జనంసాక్షి):** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే ఎంతో ప్రసిద్ధి గాంచిన సుందరగిరి శ్రీవేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ వేడుకలను ఆలయ అర్చక బృందం శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయంలో ఉదయం నుండి పుణ్యా వచనము, మృత్యుం గ్రహణము, అంకురారోహణము, రక్ష బంధనము,పట్టాధి వాసము,దేవత ఆహ్వానము, ధ్వజారోహణము,స్వామివారి ఎదుర్కోళ్ల మహోత్సవము నిర్వహించారు.ఆలయ అర్చకులు శేషం శ్రీనివాసా చార్యులు ఆధ్వర్యంలో అశేష భక్తజనుల సమక్షంలో శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణం,వేడుకలను శేషం నవీన్ కుమార్ ఆచార్యులు ఘనంగా నిర్వహించారు.ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మండపంపై స్వామివారి ఉత్సవమూర్తులను కొలువు తీర్చగా కళ్యాణ వేడుకల్లో ప్రధాన ఘట్టమైన జీలకర్ర బెల్లం,తలంబ్రాల వరకు,భక్త జనుల సమక్షంలో మంగళ వాయిద్యాల మధ్య వేదమంత్రోచ్చారణల నడుమ కన్నుల పండువగా జరిపించారు. స్వామివారి కళ్యాణానికి హాజరైన భక్తులు తమ తమ గృహాలల్లో,కళ్యాణ వేడుకలు జరిగినట్లు అనుభూతికి లోనయ్యారు.వేద పండితులు వివాహ వేడుకల ప్రాముఖ్యతను భక్తులకు వివరిస్తూ కళ్యాణం జరిపించిన తీరును అక్కడికి వచ్చిన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.స్వామివారి కల్యాణానికి, హాజరైన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తగు ఏర్పాట్లు చేశారు.స్వామివారికి ఆడెపు ఉషా పరంధాములు 20రకాల పిండివంటలతోపాటు పండ్లతో సారే అందజేశారు.కళ్యాణం అనంతరం భక్తులకు రవీందర్ కుటుంబ సభ్యులు మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ చొల్లేటి శంకరయ్య,సుందరగిరి గ్రామ సర్పంచ్ జంగా శిరీష వెంకటరమణారెడ్డి,ఆలయ ఈవో కొండపర్తి రాజ్ కుమార్, ఆలయ ధర్మకర్తలు పూల లచ్చిరెడ్డి, జీల సంపత్,శేషం నరసింహ చార్యులు,గందె రాజయ్య, బూర వీరేశం,ఆలయ రికార్డ్ అసిస్టెంట్ బూట్ల కవిత,ఉపసర్పంచ్ మెడబోయిన రాజు మమత,సుందరగిరి గ్రామపంచాయతీ కార్యదర్శి గొల్లోని సంపత్,వార్డు సభ్యులు,మాజీసర్పంచ్ శ్రీమూర్తి రమేష్,సీనియర్ డెస్క్ జర్నలిస్ట్ బొల్లబత్తిని శ్రీనివాస్,కక్కెర్ల అవినాష్ గౌడ్,బొల్లబత్తిని మహేష్, మంథని మహేందర్,నాంపల్లి సురేష్,గోగురి రాజిరెడ్డి,ఆడెపు శ్రీనివాస్,చీకోటి రమణయ్య,చీకోటి శ్రీధర్,మండాల వినోద్ కుమార్,గ్రామ ప్రజలు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మేడే వేడుకలు



**పెద్దపల్లి,మే 01(జనంసాక్షి)**
పెద్దపల్లి మండలం తురకల మద్దికుంట ( గొల్లపల్లి) లో హమాలి సంఘం నాయకులు శుక్రవారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికాలోని చికాగోలో జరిగిన పోరాటం ఉద్యమమే ఈరోజు మే డే ప్రపంచ దినోత్సవం జరుపుకుంటున్నామని, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, కార్మికులకు సంక్షేమ పథకాలు అందించి కృషి చేయాలన్నారు, రైతులు పండించిన పంటను ఐకెపి కొనుగోలు కేంద్రాల నుండి అధికారుల ఆదేశాలతో,ఐకెపి సెంటర్లో పోసిన వడ్లను ప్రతిరోజు ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నప్పటికీ లారీలు రాంగనే, లోడ్ చేసి పంపిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బోయిని పోచాలు,పంబల గజేందర్, వేల్పుల శ్రీనివాస్, వేల్పుల రాజేశం,కొండ మహేష్,పంబాల రవి,ఆవుల కొమురెల్లి, ఆవుల మల్లయ్య,,పంబల ఐలయ్య,ఆవుల శ్రీనివాస్,కోల చంద్రయ్య, బోయిని బక్కయ్య,కనగర్తి లచ్చున్న,అట్ల రాజయ్య, ఓడ్దె రమేష్, తదితరులు ఉన్నారు.

## త్స్యకారులందరూ మే 23లోపు ఎన్ఎఫ్డీపీ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి

### జిల్లా మత్స్యశాఖాధికారి పి. నరేష్ కుమార్ నాయుడు

**పెద్దపల్లి,మే 01(జనంసాక్షి) :**
జిల్లాలో గల మత్స్య సహకార సంఘాలలో సభ్యత్వం పొందిన మత్స్యకార సభ్యులందరూ తప్పనిసరిగా 23-05-2026 లోగా ఎన్ఎఫ్డీపీ (నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్‌ఫాం) పోర్టల్‌లో తమ పేరును నమోదు చేసుకోవాలని జిల్లా మత్స్యశాఖాధికారి పి. నరేష్ కుమార్ నాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం ద్వారా మత్స్యశాఖకు సంబంధించిన అన్ని పథకాల లబ్ధి పొందేందుకు ఎన్ఎఫ్డీపీ పోర్టల్‌లో నమోదు చేసుకున్నవారే అర్హులవుతారని ఆయన పేర్కొన్నారు.గడువులోగా నమోదు చేయించుకోని సభ్యులకు గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ (జీ ఏ ఐ ఎస్) పథకం వర్తించదని స్పష్టం చేశారు.కాబట్టి జిల్లాలోని ప్రతి మత్స్యకార సభ్యుడు నిర్దిష్ట గడువులోగా ఎన్ఎఫ్డీపీ పోర్టల్‌లో నమోదు చేసుకుని, మత్స్యశాఖ చేపట్టే పథకాలతో పాటు గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ (జి ఏ ఐ ఎస్) పథకం ద్వారా లబ్ధి పొందాలని జిల్లా మత్స్యశాఖాధికారి ఆ ప్రకటనలో కోరారు.

## అనారోగ్యంతో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడి మృతి

**బోధన్, మి 1 (జనంసాక్షి) :**
బోధన్ పట్టణం శక్కర్ నగర్ కాలనీకి చెందిన సీనియర్ జర్నలిస్టు, బోధన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారం స్వామి (50) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. గత కొన్ని సంవత్సరాల పాటు వివిధ పత్రికలలో రిపోర్టర్ గా పని చేసిన ఆయన గత కొంత కాలంగా కిడ్నీ సంబంధ వ్యాధితో అనారోగ్యానికి గురయ్యారు. ఈ క్రమంలో ఆరోగ్యం విషమించి శుక్రవారం ఉదయం ఆయన మృతి చేందారు.మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.ఎఆయన మృతి వార్త తెలుసుకున్న పలువురు జర్నలిస్టులు ఆయన పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.



## మొక్కలు కాల్చిన వారిపై చర్యలు తీసుకుంటాం : కార్యదర్శి

**ముస్తాబాద్ మే 01 (జనంసాక్షి)**
ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామంలో కొంతమంది రైతులు వరి పొలం కోయలు కాల్చడంతో రోడ్డు ఉన్నటువంటి ఉపాధి హామీ మొక్కలు కాల్చడం జరిగింది ఆ యొక్క రైతుపై నా చర్యలు తీసుకొని జరిమానా విజిస్తామన్న పంచాయతీ కార్యదర్శి బాలకిషన్ తెలపడం జరిగింది.



## మండలంలో ఘనంగా 140వ మేడే ఉత్సవాలు



**ముస్తాబాద్ మే 01 (జనసాక్షి)**
ముస్తాబాద్ మండలంలో 22 గ్రామాలలో ఏఐటిసి సిపిఐ ఆధ్వర్యంలో జెండాల ఆవిష్కరించి గ్రామ గ్రామాన మేడే ఉత్సవాలు గ్రామాలలో జెండాలను ఆవిష్కరించడం జరిగింది. పోతుగల్ గ్రామంలో ఆవునూరు గ్రామంలో సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గుంటివేని హాజరై మాట్లాడం జరిగింది. ఆవునూరు గ్రామంలో మాజీ జెడ్పిటిసి గుండం నరసయ్య సర్పంచ్ మాజీ సర్పంచులు పాల్గొనడం జరిగింది పోతుగల్ గ్రామంలో అమ్మాలి కార్మిక సంఘం జిల్లా నాయకులు మిద్దె నరసన్న అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి కామ్రేడ్ గుంటి వేణు పోతుగల్ గ్రామ సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ శ్రీనివాస్ మాజీ సర్పంచ్ గౌతమ్ రావు ధర్మేందర్ ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్ రాజు అమల కార్మిక సంఘం నాయకులు అన్నమేని బూదన్న, చందు, రాజేందర్ బాల నర్సు, మల్లయ్య, రాజు ,చక్రధాల్, బాలనర్సు, నరసయ్య, రాజయ్య, తదితర అనేకమంది కార్మిక సంఘం నాలుక పాల్గొనడం జరిగింది మండలంలో ఒక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దళితుల చేత వెట్టి చాకిరి చేయిస్తూ సాయంత్రం 7:00 దాకా పనులు చేస్తున్నట్లు ఆరోపణలు వేస్తున్నాయి ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పనులు చేయించుకోవాలి. గ్రామపంచాయతీ కార్మికులకు కొన్ని సూచనలు ఇచ్చారు.140 సంవత్సరాల క్రితం అమెరికా లోని చికాకు నగరంలో హేయ మార్కెట్ వద్ద కార్మికులు ఎనిమిది గంటల పని దినం కోసం సరైన వేతనం కోసం సమ్మె జరుగుతున్న సందర్భంలో అప్పటి అమెరికా పోలీసులు జరిపిన కాల్పుల్లో వేలాది మంది ప్రాణాలు కోల్పోగా కారుతున్న రక్తంలో ఒక తెల్లని గుడ్డను ముంచి తీసిందే ఎర్ర జెండా ఇది ప్రపంచమంతటా ఈ హక్కుల సాధన కోసం కార్మిక వర్గం నిరంతరం పోరాడుతూనే ఉంది ముఖ్యంగా బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 44 చట్టాలను నాలుగు కోట్లుగా విభజించి కార్మిక వర్గానికి పూర్తిగా అన్యాయం చేస్తుంది. సంఘం పెట్టుకునే హక్కు మాట్లాడి హక్కు సమ్మె చేసే హక్కును బిజెపి ప్రభుత్వం హరించి వేస్తుంది. దేశంలో 15 కోట్ల మంది ఉపాధి హామీలో జీవనోపాధి పొందగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి విబిజి రామ్ చట్టాన్ని తీసుకొచ్చి ఇది కార్మిక వర్గానికి వ్యతిరేకమైన చట్టం మరియు ఈ చట్టం నడవడానికి కేంద్రం 90 శాతం నిధులు కేటాయించగా వి బి జి రామ్ చట్టం మూలంగా కేవలం 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టాలనే నిబంధన ఉపాధిహామీ చట్టాన్ని సర్వనాశనం చేయడానికి మాత్రం పెట్టినది మాత్రమే. దీనమూలంగా ఉపాధి కార్మికులకు పని దొరకకపోవడం జరుగుతుంది వలసలు ఆత్మహత్యలు ఆకలి చావులు పెరిగేటువంటి ప్రమాదం ముంచుకొస్తుంది. 40, నిధులతోటి రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టాన్ని కనుక అమలు చేస్తే 24 వేల కోట్ల రూపాయలు తెలంగాణ రాష్ట్రం మీద పడుతుందా అనే విషయాన్ని మర్చిపోకూడదు అంతే కాకుండా ఉపాధి హామీ చట్టంలో కార్డు కోరుకున్న ప్రతి కార్మికులకు కార్డు ఇవ్వాల్సి ఉండే కానీ ఈ నిబంధనలు బీజే రామ చట్టం ఎత్తివేసింది రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడమైనది మరియు నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టులో లక్షలకు పెట్టాలి రా పూడిక ఉన్నది దీన్ని తక్షణమే తొలగించి మూడు టీఎంసీల నిల్వ నీటిని నింపగల సామర్థ్యం గల ఎక్కువ మహనీయ ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన అవసరం ఉంది దీని కింద 20,000 ఎకరాలకు సాగునీరు అందించేసా అవకాశం ఉన్నప్పటికీ కుడి ఎడమ కాలువలు తెగిపో తెగిపోయి మతాలు చెడిపోయి కేవలం 12 వేల ఎకరాలకు మాత్రమే సాగు యోగ్యమైతుంది 2014 తెలంగాణ ఏర్పడి నుంచి ఇప్పటివరకు ఏ పాలక ప్రభుత్వాలు ఎగువ మానేరును పట్టించుకున్న పాపాన పోలేదు కాబట్టి తక్షణమే ఎక్కువ మానేరులో ఉన్న పూడికను తీసి రైతాంగానికి ఉపయోగపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా కోరనైనది.



## కాషాయమయమైన పొంబండ శ్రీపంచముఖ
# ఆంజనేయ స్వామి ఆలయం..

*వేలాది మంది భక్తుల మాలాధారణ స్వీకరణతో కిక్కిరిసిన ఆలయం..*

*శ్రీశ్రీశ్రీ పూజ్య గురు ఉమేష్ స్వామిజీ చేతుల మీదుగా ప్రత్యేక పూజలు..*

**చిగురుమామిడి మే 1 (జనంసాక్షి):** శ్రీపొంబండ పంచముఖ ఆంజనేయ పీఠం ట్రస్ట్ వారి సౌజన్యంలోని ఆంజనేయ స్వామి పుణ్యక్షేత్రం శుక్రవారం భారీ ఎత్తున తరలివచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కాషాయమయంగా మారాయి. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఆలయంలో శ్రీశ్రీశ్రీ పూజ్య గురు హమేష్ స్వామీజీ చేతుల మీదుగా ఏకాదశ మండల హనుమాన్




దీక్షలను వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దీక్షను స్వీకరించారు. ఈ దీక్ష స్వీకరణకు భక్తులు కరీంనగర్, సిద్దిపేట్, హుస్నాబాద్,కోహెడ, సైదాపూర్, అక్కన్నపేట, భీమదేవరపల్లి,వరంగల్, హుజురాబాద్, మానకొండూర్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దీక్ష స్వీకరించారు. అదేవిధంగా ఈనెల 11,12,13న స్వామివారి జయంతి ఉత్సవాలను అత్యంత వైభవపేతంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ పీఠాధిపతులు,ఆలయ ధర్మకర్తలు వివరించారు. దిన అభివృద్ధి చెందుతున్న ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి భక్తులు విరాళాలు అందజేసి ఆలయ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్, భక్తులు తేరాల అమర్,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా దుంపేట లక్ష్మి నరసింహ స్వామి జాతర

**కథలాపూర్, మే 1(జనంసాక్షి)** జగిత్యాల జిల్లా కథలా పూర్ మండల దుంపేట గ్రామంలో శుక్రవారం రోజు న దుంపేట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి జాతర అత్యంత భక్తి శ్రద్ధలతో, ఘనంగా నిర్వహించబడింది. పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన ఈ జాతరకు పరిసర గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామి వారి దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించుకున్నారు ఈ ఆలయం స్వయంభు క్షేత్రంగా ప్రసిద్ధి ఆలయ ప్రాంగణం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. జాతరలో భాగంగా జరిగిన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం భక్తులకు



ఎంతో ఆనందాన్ని కలిగించింది. రేపు తెల్లవారుజామున జరిగే రథోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలువ నుండి భక్తులు "జై లక్ష్మి నరసింహ స్వామి" నినాదాలతో రథాన్ని లాగుతూ భక్తి పరవశంలో మునిగిపోతారు అని గ్రామం ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామ విడిసి సభ్యులు గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ చిన్నారి డ్రాయింగ్ సందేశాత్మకం

**బోధన్, మే 1 (జనంసాక్షి) :** అబ్బరాజు నాగశ్రీ రాజేశ్వరి జైష్ణ అనే ఒకటవ తరగతి విద్యార్థిని 'మేడే' సందర్భాన్ని పురస్కరించుకుని తన ఆలోచనల్లో నుంచి ఓ అద్భుతమైన మహిళ చిత్రం గీసి ఔరా అనిపించింది. కార్మిక దినోత్సవం సందర్భంగా తన ఆలోచనలకు అనుగుణంగా మహిళా కార్మికురాలు నెత్తిమీద గడ్డిమోపుతో తన పిల్ల వాడిని పెట్టుకుని సాయంత్రం ఇంటికి వచ్చే సన్నివేశాన్ని చిన్నారి బాలిక సందేశాత్మక డ్రాయింగ్ గీసి






అభినందనలు పొందింది. . ఈ బాల మేధావి భవిష్యత్తులో మరిన్ని చిత్రాలు గీసి చిత్రకారిణిగా రాణించాలని ఆమే తాతయ్య అయిన ద్వితీయ శ్రేణి ప్రత్యేక న్యాయమూర్తి అయిన శేషతల్ప సాయి , ప్రభుత్వ ఉపాధ్యాయురాలయిన నానమ్మ ఆశాభావం వ్యక్తం చేశారు.



## బిందెలతో గ్రామపంచాయతీ వద్ద వార్డు సభ్యురాలి నిరసన

**ముస్తాబాద్ మే 01(జనంసాక్షి)** ముస్తాబాద్ పట్టణంలోని తొమ్మిదవ వార్డులో తాగునీటి సమస్య తీవ్రంగా మారింది. వార్డులో ఉన్న బోరు ఖరాబై నెలరోజులు గడిచినా మరమ్మత్తులు చేపట్టకపోవడంతో ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. బోరును గుంజి నేల గడుస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం స్థానికుల్లో ఆగ్రహాన్ని రేపుతోంది. నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలను దృష్టిలో ఉంచుకుని కాలనీలోకి వాటర్ ట్యాంకర్‌ను పంపించినప్పటికీ, కొంతమంది తెలియని వ్యక్తులు దానిని వెనక్కి పంపించడం మరింత వివాదానికి దారితీసింది. ఈ ఘటనపై ఆగ్రహించిన తొమ్మిదవ వార్డు సభ్యురాలు బండి సుమలత గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. దీంతో స్పందించిన అధికారులు మళ్లీ వాటర్ ట్యాంకర్‌ను కాలనీలోకి పంపించారు. అలాగే పాడైన బోరు విషయంపై అధికారులను ప్రశ్నించగా, స్టోర్‌రూమ్‌లో స్పేర్ బోరు మోటర్ ఉందని,దానిని త్వరలోనే పాడైన బోరు స్థానంలో అమర్చి పునరుద్ధరిస్తామని తెలిపారు. ఇక ముందు జరిగిన గ్రామసభలో ఎంబి రికార్డుల్లో కొత్త బోరును పునరుద్ధరించామని పేర్కొనడం పై స్థానికులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలని,నిర్లక్ష్యానికి ముగింపు పలకాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## సిరికొండలో మే డే సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులకు సన్మానం

**సిరికొండ, మే 1 (జనంసాక్షి):** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా సిరికొండ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని



గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లెల సాయి చరణ్ గారు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధిలో గ్రామపంచాయతీ కార్మికుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. వారు కష్టపడి పనిచేయడం వల్ల గ్రామం పరిశుభ్రంగా, అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని కొనియాడారు. కార్మికుల సేవలను గుర్తించి వారిని సత్కరించడం ఆనందంగా ఉందని అన్నారు. ఉప సర్పంచ్ శోభన్ గారు కూడా మాట్లాడుతూ, కార్మికుల కృషి సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా వారికి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు నర్సయ్య, అశ్విని లత, మురళి, సునీత, రంజిత్, హరిక, శంకర్, కిషన్, అమృత, తిరుపతి గారు పాల్గొన్నారు. అలాగే గ్రామ పంచాయతీ కార్యదర్శి వినిల్ గారు మరియు ఇతరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పదవ తరగతి ఫలితాలలో టాప్ ర్యాంక్ సాధించినకూన శ్రీహితకు ఘన సన్మానం

**కథలాపూర్, మే 1(జనంసాక్షి)** కథలాపూర్ మండలం భూషణరావుపేట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో 2025-2026 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి పరీక్షలలో 560/600 కు గాను ఉత్తమ మార్కులతో భూషణరావుపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో టాపర్ గాను అటు కథలాపూర్ మండలంలో స్వల్ప తేడాతో టాప్ మూడవ స్థానంలో కూన శ్రీహిత నిలిచారు, అయితే అట్టి విద్యార్థినిని ఈరోజు భూషణరావుపేట గ్రామ సచివాలయం వద్ద ఘనంగా సన్మానించడం జరిగింది, ఇట్టి సన్మాన కార్యక్రమానికి రాష్ట్ర మాజీ మార్కెట్ చైర్మన్ లోక బాపురెడ్డి విద్యార్థినిని శాలువాతో సన్మానించారు , అనంతరం గ్రామ సర్పంచ్ బద్దం మహేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ కమ్మంపెల్లి గంగపోషయ్య, వార్డు మెంబర్లు పుల్ల ప్రశాంత్ గౌడ్ , శ్రీ గద్దె అరుణ్, అలాగే మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాకిటి రాజారెడ్డి శ్రీహితను శాలువాతో సన్మానించారు, అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైన వసతులు అలాగే నాణ్యమైన విద్యా బోధన ఉన్నదని కాబట్టి ప్రజలెవరు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలో మాత్రమే చదివిస్తే మెరుగైన ర్యాంక్ వస్తుందని అనుకోరాదని ప్రభుత్వ పాఠశాలలో చదివి మండలంలోని మూడవ టాప్ స్థానంలో నిలిచిన కూన శ్రీహిత అందుకు చక్కటి ఉదాహరణగా వారు పేర్కొన్నారు, మన గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగాలు గొప్ప గొప్ప ప్రైవేట్ రంగ సంస్థలలో ఉద్యోగాలు చేస్తున్న వారిలో మెజార్టీ వర్గం ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారేనని ఈ సందర్భంగా వారు గుర్తుకు చేశారు, మరియు కూన శ్రీహిత గురించి మాట్లాడుతూ భవిష్యత్తులో ఇంతకుమించిన మెరుగైన ఫలితాలు సాధించి కుటుంబానికి అలాగే గ్రామానికి మంచి పేరును తీసుకురావాలని తెలిపారు, గతంలోనూ ఇట్టి విద్యార్థిని నేషనల్ మెరిట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ప్రభుత్వం నుండి స్కాలర్షిప్ కూడా పొందుతుందని ఇంతటి ప్రజ్ఞావంతురాలైన విద్యార్థినిని మన గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవడం పాఠశాల తో పాటు మన గ్రామానికి కూడా గర్వకారణమని ఇంత మంచి విద్యాబుద్ధులను నేర్పిన ఉపాధ్యాయులకు అలాగే తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు , మరియు ఇట్టి విద్యార్థిని యొక్క తండ్రి అయిన కూన శ్రీనివాస్ మండల టాపరుగా గతం లో నిలిచాడని ఈ సందర్భంగా వారు గుర్తుకు చేశారు , కూన శ్రీహిత మాట్లాడుతూ ఇంతటి మార్కులు సాధించడానికి నాణ్యమైన విద్యను అందించిన



ఉపాధ్యాయులకు అలాగే ప్రోత్సహించిన తన కుటుంబానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, అనంతరం స్వీట్స్ పంపిణీ కార్యక్రమం చేసి విద్యార్థినికి శుభాకాంక్షలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో, గ్రామ కార్యదర్శి ఎండి. గఫూర్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తలారి మోహన్ యువ నాయకుడు గడ్డం చిన్నారెడ్డి, శనిగారపు గణేష్, పాత్రికేయులు బెజ్జంకి కరుణాకర్ రావు, శ్రీనివాస్, కూన అశోక్, కారోబార్ అంబల్ల అశోక్, వినోద్ రావు, నర్సింగారావు, గంగారెడ్డి, దశరథం, అలాగే యంగ్ లీడర్స్ ఫర్ సొసైటీ యూత్ సభ్యులు బుర్రి లక్ష్మణ్ కూన నవీన్,సందీప్,మనోహర్, ప్రణయ్, ప్రశాంత్, హరి ప్రసాద్, లతోపాటు పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జమ్మికుంట ఆబాది లో వడదెబ్బకు ఓ వ్యవసాయ కూలీ మృతి..

**జమ్మికుంట, మే 01 (జనంసాక్షి):** వడదెబ్బతో వ్యక్తి మృతి చెందిన సంఘటన జమ్మికుంట పట్టణంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణం లోని ఆబాది జమ్మికుంట కు చెందిన బొగ్గుల సమ్మయ్య(60) అనే వ్యక్తి వ్యవసాయ కూలి పనుల నిమిత్తం శుక్రవారం పొలంలో తిరిగి ఇంటికి చేరుకున్నాడని, అప్పటికే ఎండలు ఎక్కువై వడదెబ్బ తగిలి నిరసించిన సమ్మయ్య అస్వస్థతకు గురయి కిందపడిపోగా గమనించిన స్థానికులు వెంటనే హాస్పిటల్ కి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని వారు తెలిపారు. సమ్మయ్య భార్య మూడు సంవత్సరాల క్రితం చనిపోయిందని సమ్మయ్య మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయన్నారు.



## మేడే స్ఫూర్తితో హక్కుల సాధనకు ఉద్యమించాలి
### మిల్కూరి వాసుదేవరెడ్డి

**కరీంనగర్ టౌన్ మే 1 ( జనంసాక్షి)**
కరీంనగర్‌లో 140వ మేడే సందర్భంగా కోతి రాంపూర్‌లోని సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయం ముకుందలాల్ మిశ్రా భవన్ ఎదుట వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు.ఆయన మాట్లాడుతూ, బానిసత్వానికి, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా సమసమాజ నిర్మాణం కోసం కార్మిక వర్గం ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. నాలుగు లేబర్ కోడ్ల రద్దు, కార్మిక హక్కుల సాధన కోసం మేడే స్ఫూర్తితో పోరాటాలు కొనసాగించాలని సూచించారు. స్వాతంత్ర్యానికి పూర్వం సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రద్దు చేసి కార్మికులకు అనుకూలం కాని విధంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని విమర్శించారు. ఎనిమిది గంటల పని విధానాన్ని బలహీనపరిచి 12 గంటల పని విధానం తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు సవరించడంలో విఫలమయ్యాయని, కార్మికుల సామాజిక భద్రతను నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు. మతోన్మాదం పెరిగి కార్మిక వర్గ ఐక్యతను దెబ్బతీస్తోందని, దానికి వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు అవసరమని తెలిపారు.దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికత్వం విలువలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, కార్మిక వర్గం సమగ్ర ఉద్యమాలతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గిట్ల ముకుంద రెడ్డి, గుడికందుల సత్యం, జిల్లా కమిటీ సభ్యులు ఉప్పునూటి శ్రీనివాస్, జి.రాజేశం, డి.నరేష్ పటేల్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజకీయ తీర్పుతోనే కార్మికుల బానిసత్వ విముక్తి: ఎడ్ల రమేష్

**కరీంనగర్ టౌన్ మే 1 (జనంసాక్షి)**
141వ మేడే సందర్భంగా శాతవాహన యూనివర్సిటీ, ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ, టవర్ సర్కిల్ లేబర్ అడ్డా, తిమ్మాపూర్ మండలంలోని హరిత బయో ప్రోడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పరిధిలో మేడే జెండా ఆవిష్కరణ, సభ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాల్లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎడ్ల రమేష్ మాట్లాడుతూ, 1886లో అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పని విధానం కోసం కార్మికులు చేసిన త్యాగాలు ప్రపంచ కార్మిక వర్గాన్ని ఏకం చేశాయని తెలిపారు. ఆ పోరాట ఫలితంగా అనేక దేశాల్లో 8 గంటల పని విధానం అమలులోకి వచ్చిందన్నారు.కార్మిక వర్గంలో కుల, మత, ప్రాంత, భేదాలు లేకుండా ఐక్యత సాధించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఎర్రజెండా ఆధ్వర్యంలో కార్మిక రాజ్యాధికార స్థాపన కోసం పోరాటం జరుగుతుండగా, పాలక వర్గాలు కుల, మత వైషమ్యాలను రెచ్చగొట్టి కార్మికుల ఐక్యతను దెబ్బతీస్తున్నాయని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడం వల్ల కార్మిక హక్కులు బలహీనపడుతున్నాయని విమర్శించారు. 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచే ప్రయత్నాలు యజమాన్యాల ఒత్తిడితో జరుగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం చట




టసభలు కార్పొరేట్ ప్రభావంలోకి వెళ్లిపోయాయని, కార్మికుల కనీస వేతనం, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత వంటి అంశాలు సరైన రీతిలో అమలు కావడం లేదని అన్నారు. కార్మికులు కేవలం సమ్మెలు, ధర్నాలకు పరిమితం కాకుండా ఎన్నికల సమయంలో రాజ కీయంగా తీర్పు ఇవ్వాలని పిలుపునిచ్చారు. దేశ సంపద సృష్టిలో కార్మికుల పాత్ర కీలకమని, కానీ ఆ సంపదను కార్పొరేట్ సంస్థలకు మళ్లిస్తున్నారని ఆరోపించారు. కార్మిక హక్కుల కోసం పోరాడే వామపక్ష పార్టీలకు మద్దతు ఇవ్వాలని సూచించారు. ఇటీవల కొన్ని రాష్ట్రాల్లో కార్మిక నిరసనలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవడం, నాయకులను అరెస్టు చేయడం వంటి సంఘటనలను ఖండించారు. ఇలాంటి సందర్భాల్లో కార్మిక వర్గం ఐక్యంగా స్పందించాలని కోరారు.
ఈ కార్యక్రమాల్లో శాతవాహన యూనివర్సిటీ, జయశంకర్ యూనివర్సిటీ నాయకులు, భవన నిర్మాణ కార్మిక సంఘం, కంపెనీ ఉద్యోగుల యూనియన్ ప్రతినిధులు, ఇతర కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## యుద్ధోన్మాదం, మతోన్మాదానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఉద్యమించాలి
### గీట్ల ముకుంద రెడ్డి

**కరీంనగర్ టౌన్ మే 1 (జనంసాక్షి)**
141వ మేడే సందర్భంగా కరీంనగర్‌లో సిఐటియు ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ముకుంద లాల్ మిశ్రా భవన్‌లో సిఐటియు జిల్లా అధ్యక్షుడు యు. శ్రీనివాస్ పతాకావిష్కరణ చేయగా, అనంతరం కళాభారతి నుండి గీతాభవన్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి గీట్ల ముకుంద రెడ్డి మాట్లాడుతూ, చికాగో హే మార్కెట్ ఘటన కార్మిక ఉద్యమ చరిత్రలో కీలక మలుపు అని పేర్కొన్నారు. 8 గంటల పని విధానం వంటి హక్కులు ఎవరో ఇచ్చినవి కాదని, కార్మికుల పోరాటాల ఫలితంగా సాధించుకున్నవని అన్నారు.అమెరికా యుద్ధోన్మాదం, బీజేపీ మతోన్మాద విధానాలు కార్మిక వర్గాన్ని దెబ్బతీస్తున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల కార్మికులు, రైతులు,




సామాన్య ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.దేశంలో మతోన్మాద రాజకీయాలు కార్మిక వర్గ ఐక్యతను దెబ్బతీస్తున్నాయని, ధరలు పెరుగుదల, నిరుద్యోగం పెరుగుదల వంటి సమస్యలు తీవ్రమవుతున్నాయని తెలిపారు.ప్రస్తుతం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, గిగ్ ఎకానమీ విస్తరించడంతో ఉద్యోగ భద్రత తగ్గిందని, కార్మికుల జీవితం అనిశ్చితిలో పడిందన్నారు. అందువల్ల కార్మిక వర్గం ఇతర శ్రామిక వర్గాలతో ఐక్యంగా పోరాటాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పున్నమి రవి, జి. రాజేశం, ఆవుల రాజయ్య, చుక్క కుమార్, శ్యాంసుందర్, దాసరి సాగర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా మే డే

**కమ్మర్పల్లి మే 01(జనంసాక్షి)**
మండలంలోని అన్ని గ్రామాలలో శుక్రవారం రోజున మే డే సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని సిపిఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంద జిల్లా నాయకులు సార సురేష్ పేర్కొన్నారు.ముందుగా మండల కేంద్రంలోని సిపిఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంతా పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిపిఎంఎల్ ప్రజాపంతా నాయకులు సార సురేష్,డాక్టర్ సత్య నారాయణ, సత్తెక్క,బాలయ్య మాట్లాడుతూ కార్మిక లోకం కదిలి శ్రమకు తగ్గ ఫలితం కావాలని పెట్టుబడిదారులు కార్మికుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి సాధించుకున్న చట్టాలను నేటి పాలకులు పట్టించుకోకుండా బిజెపి ప్రభుత్వం ఆదాని అంబానీ కోసం మాత్రమే పనిచేస్తున్నారని విమర్శించారు.కార్యక్రమంలో కమ్మర్పల్లి ఉప సర్పంచ్ కొత్తపల్లి అశోక్,హాసకొత్తూరు సర్పంచ్ రేవతి గంగారెడ్డి సిపిఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా నాయకులు ఆనంద్,లక్ష్మి, రాజేశ్వర్,అశోక్,బాలయ్య,ఖదీర్, గంగారం, రాధా, మౌలానా,కిషన్ గౌడ్,గౌరీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ముస్సిపల్ కార్మికులను సన్మానించిన కౌన్సిలర్ శ్రీలత క్రాంతి

**మంథని, ( జనంసాక్షి) :**
ప్రపంచ మే డే జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం మంథని మున్సిపల్ పరిధిలోని బోయిన్ పేట్ 6వ వార్డ్ కౌన్సిలర్ పూతర వేణి శ్రీలత క్రాంతి కుమార్ కార్మికులను ఘనంగా సన్మానించారు. ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ బోయిన్ పేట్ అభివృద్ధికి తోడందిస్తున్న కార్మిక సోదరులను సన్మానించడం మన సంప్రదాయమని కౌన్సిలర్ శ్రీలత తెలిపారు. వారి సేవలకు గుర్తింపుగా షీల్డ్ లను అందజేసి ఆమె వారికి మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఎదుటి వారి కష్టాన్ని దోచుకుంటున్నా ఈ కలికాలంలో కూడా కల్మషం లేకుండా నిరంతరం సేవలందిస్తున్నారని ఆమె గుర్తు చేశారు.



## కార్మికుల కృషి దేశానికి శక్తి
### ○గుంజపడుగు సర్పంచ్ సంధ్య బానేష్

**మంథని, ( జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా మంథని మండలం గుంజపడుగు గ్రామంలో దండేవేనా సంధ్య బానేష్ శుక్రవారం మే డే సందర్భంగా ఉపాధి హామీ కూలీల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కార్మికులకు కృషి దేశానికి శక్తి అని కార్మికుల హక్కులు. శ్రమకు గౌరవం ఇవ్వడానికి, పని వేళలు వేతనాలు పని పరిస్థితులు మెరుగుపరచడానికి జరిగిన పోరాటాలను గుర్తు చేసుకోవడానికి మేడే జరుపుకుంటామన్నారు. 1886లో చికాగోలో కార్మికులు రోజుకు 8 గంటల పని కోసం సమ్మె చేసిన సందర్భాన్ని ఆమె గుర్తు చేశారు. ఆ సందర్భంగా జరిగిన సంఘటనలో చాలామంది కార్మికులు గాయపడ్డారు మరి కొంతమంది మరణించారన్నారు. ఆ సంఘటన కార్మిక ఉద్యమానికి ప్రతికగా నిలిచిందని, మే డే అనేది కార్మికుల కృషిని గౌరవించే దినమని సమాన హక్కుల కోసం జరిగిన పోరాటాన్ని గుర్తుచేసే ముఖ్యమైన రోజు అని సర్పంచ్ సంధ్య తెలిపారు.



# అమెరికా కొమ్ముకాస్తూ..

◆ కార్మిక చట్టాలను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వం..
◆ మే డే స్ఫూర్తితో దేశవ్యాప్తంగా కార్మికోద్యమాలు తీవ్రతరం చేద్దాం..
◆ మేడే సభలో జూపాక శ్రీనివాస్..



**గోదావరిఖని, జనంసాక్షి :** సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ ప్రజా పంథా, టి యు సి ఐ ఆధ్వర్యంలో మేడే దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా మేడే పతాకాలను ఆవిష్కరిం చడం జరిగింది. గోదావరిఖని, ఎన్టిపిసి, రామగుండం, పెద్దం పేట, అంతర్గాం, ఎగ్లాస్పూర్, బ్రాహ్మణపల్లి, గోలివాడ తదితరచోట్ల పతాకాలను ఆవిష్కరించడం జరిగింది. ఎన్ టి పి సి లో మేడే సభ జరిగింది. టి యు సి ఐ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు తోకల రమేష్ అధ్యక్షతన ఈ సభలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి హాజరై మాట్లాడుతూ× పనికి తగిన ప్రతిఫలం ఇవ్వాలని, పని స్థలాల్లో మెరుగైన పరిస్థితులు కల్పించాలని, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన రోజే మేడే. కార్మిక నాయకుల రక్తంతో, రక్త తర్పణతో ఎరుపెక్కిన జెండానే సుత్తి కొడవలి కార్మిక జెండా. ప్రపంచవ్యాప్తంగా ఆనాటి అమరుల త్యాగ ఫలితమే నేడు ఎనిమిది గంటల పని దినం అమలు జరుగుతున్నది. ఆ పోరాటాన్ని అమృత్వాన్ని పూర్తిగా తీసుకొని నేడు కార్మిక వర్గంపై ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న పని భారానికి వ్యతిరేకంగా పని గంటల పెంపుకి వ్యతిరేకంగా శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైంది. నేడు భారతదేశంలో కార్మిక వర్గంపై మోడీ ప్రభుత్వం కొత్త కార్మిక చట్టాలను అమలు చేస్తున్నది. శ్రమ దోపిడీని తీవ్రం చేసింది. వేతనాల్లో తగ్గింపు ఉద్యోగ భద్రత లేకపోవడం సామాజిక భద్రతలేని పరిస్థితి భారత దేశంలో ఏర్పడింది. ఇది మే డే స్ఫూర్తికి విఘాతం కలుగుతున్నది. అమెరికాకు ఊడిగం చేస్తూ భారత కార్మిక వర్గాన్ని తాకట్టు పెట్టే విధంగా వ్యవహరిస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మేడే పోరాటస్ఫూర్తితో ఉద్యమించాలని, కార్మిక హక్కుల సాధనకై, పెరుగుతున్న శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించాలని, ఉద్యోగాల్లో కోతలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. మేడే పోరాట స్ఫూర్తితో బలమైన కార్మిక ఉద్యమాలు నిర్మించాలని, ఐక్య పోరాటాలను మరింతగా తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న అమెరికాకు లొంగుబాటు వైఖరికి వ్యతిరేకంగా మిలిటెంట్ పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలని, కార్మిక రాజ్య స్థాపన ధ్యేయంగా మే డే స్ఫూర్తిని అందుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సభ అనంతరం కార్మిక ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సభలో పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు తోకల రమేష్, జిల్లా కార్యదర్శి ఈసంపల్లి రాజేందర్ , రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుమ్మడి వెంకన్న, రైతు సంఘం నాయకులు ఎం మల్లన్న, కన్వీనర్ శనిగల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి చంద్రయ్య, సహాయ కార్యదర్శిలు మార్త రాములు, ఆడెపు శంకర్, గూడూరి వైకుంఠం, ఇనుగాల రాజేశ్వర్, చిలుక రాజు కలవల రాయమల్లు, తీగుట్ల రాములు, పి ఓ డబ్ల్యు రాష్ట్ర నాయకురాలు కోడిపుంజుల లక్ష్మి, మార్త రాద, తూల్ల శంకర్, నాగభూషణం, భవన నిర్మాణ సంఘం నాయకులు సదానందం అరుణోదయ నాయకులు రామస్వామి, రాజన్న తదితరులతో పాటు 100 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.



నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలంలోని గన్నారం గ్రామంలో అంతర్జాతీయ మేడే సందర్భంగా గన్నారం గ్రామం ఉప సర్పంచ్ మరియు సెక్రెటరీ వార్డ్ మెంబర్లు ఆధ్వర్యంలో ఘనంగా పారిశుద్ధ కార్మికులను సన్మానించిన ఉపసర్పంచ్ కుమ్మరి వెంకట్ సెక్రటరీ షేక్ గౌస్ కారబర్ మోహన్ మరియు వార్డ్ మెంబర్స్ ఎర్ర సాయిలు జాజుల గోపి పళ్ళ రాజేందర్ మహేష్ దోమకొండ సతీష్ మరియు పారిశుద్ధ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సిరికొండలో రైతుల ఆగ్రహం: తెలంగాణ చౌరస్తాలో ధర్నా





**సిరికొండ, మే 1(జనంసాక్షి)** "తెలంగాణలో నడుస్తోంది ప్రజా ప్రభుత్వమా లేక రైతుల ఉసురు తీసే సర్కస్సా?" అంటూ సిరికొండ మండలం కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో రైతులు ఆగ్రహంతో ధర్నాకు దిగారు. రాష్ట్రంలో ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని తీవ్ర విమర్శలు చేశారు. రైతులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టెండర్లు, కమిషన్లపై చూపుతున్న శ్రద్ధ రైతులపై లేదని ఆరోపించారు. రాష్ట్రానికి వెన్నెముకలాంటి రైతులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నా ప్రభుత్వం స్పందించక పోవడం బాధాకరమన్నారు. క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలు: కొనుగోలు కేంద్రాలను సమయానికి ప్రారంభించడంలో ప్రభుత్వం విఫలమైందని రైతులు తెలిపారు. ప్రారంభమైన చోట్ల కూడా వడ్ల కొనుగోలు నత్తనడకన సాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా దొడ్డు వడ్ల సమస్యపై స్పష్టత లేక రైతులు తీవ్ర అయోమయంలో ఉన్నారని చెప్పారు. మిల్లర్ల ఆగడాలు: రైస్ మిల్లుల వద్ద లారీలు రోజుల తరబడి నిలిచిపోతున్నాయని, లోడింగ్, అన్లోడింగ్ ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. అన్లోడ్ అయిన ధాన్యంలో కూడా 'తరుగు' పేరిట భారీగా కోత విధిస్తూ రైతులను నష్టపరుస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం: ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు సైతం రైతుల గోడును పట్టించుకోవడం లేదని విమర్శించారు. పాలన కంటే రాజకీయాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని మండిపడ్డారు. డిమాండ్: రైస్ మిల్లర్లతో వెంటనే చర్చలు జరిపి తరుగు దోపిడీని అరికట్టాలని, ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో మండలంలోని పెద్దవాల్గొట్, మైలారం, హుస్సేన్ నగర్, రావుట్ల తదితర గ్రామాల రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర బి,జె,పి కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలి

◆8 గంటల పని దినాన్ని కాపాడుకుందాం ◆సి,ఐ,టి,యు నాయకులు మూషం రమేష్, కోడం రమణ

**సిరిసిల్ల టౌన్ మే 1 (జనంసాక్షి)** కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్స్ రద్దుకై కార్మికులు కలిసికట్టుగా పోరాటం చేయాలని పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మూషం రమేష్ పిలుపునిచ్చారు. మే డే సందర్భంగా సీఐటీయు ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని పలు కార్మిక వాడల్లో సిఐటియు జెండాలు ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలో భారీ ర్యాలీ తీసి మున్సిపల్ లేబర్ అడ్డా వద్ద బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్, సిఐటియు నాయకులు కోడం రమణలు హాజరై మాట్లాడుతూ1886 లో చికాగో నగరంలోని హె మార్కెట్ వద్ద కార్మికులు 8 గంటల పని దినం కోసం ప్రదర్శన చేస్తూంటే పోలీసులు చేసిన కాల్పుల్లో 7గురు కార్మికులు అమరులైన త్యాగ ఫలితంగా మే డే వచ్చిందని,కానీ నేడు కేంద్రంలో ఉన్న బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను, 29 చట్టాలను రద్దుచేసికార్పొరేట్లకు,పెట్టుబడిదారులకు అనుకూలంగా వారి లాభాలు కోసం 4 లేబర్ కోడ్స్ తెచ్చిందన్నారు. ఈ లేబర్ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు సంఘటితంగా పోరాడే హక్కు, సమ్మె చేసే హక్కు, ఉద్యోగ భద్రత ఇంకా అనేక సౌకర్యాలు కోల్పోవడం జరుగుతుందని పేర్కొన్నారు. బీ,జే,పీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు పోరాటం చేయాలిసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సి,ఐ,టి,యు జిల్లా నాయకులు అన్నల్దాస్ గణేష్,సూరం పద్మ,రమేష్ చంద్ర, మిట్టపల్లి రాజమల్లు. రాపల్లి రమేష్. ఎర్రవల్లి నాగరాజు నక్క దేవదాస్, ఒగ్గు గణేష్. శ్రీరాం సదానందం ఉడుత రవి. కుమ్మరికుంట కిషన్,దాసరి రూప, ఆడెపు రజిత, గట్ల సప్న, బెజిగం సురేష్, కాసారపు శంకర్. మచ్చ వేణు. గడ్డం రాజశేఖర్ బింగి సంపత్, బాస శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.




## జర్నలిస్టుకు అయ్యప్ప ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం

ఆర్మూర్,మే 1(జనంసాక్షి): హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరుకున్న ఎన్టీవీ జర్నలిస్ట్ గణేష్ కు అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ వి.అయ్యప్ప శ్రీనివాస్ శుక్రవారం పరామర్శించారు. అయ్యప్ప ఫౌండేషన్ తరపున రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ మాట్లాడుతూ గాల్ బ్లాడర్ స్టోన్ రిమూవల్ చికిత్స పొందిన జర్నలిస్ట్ గణేష్ గౌడ్ కు చికిత్స జరిగిన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఫౌండేషన్ తరపున జర్నలిస్టులకు అన్నివేళల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అయ్యప్ప దయతో త్వరగా కోలుకుని జర్నలిస్టుగా ప్రయాణం కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోఫౌండేషన్ వైస్ చైర్మన్ చేపూర్ గణేష్,ఓడ్డెన్న,లింగం,సన్నీ, నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సంజీవ్, జర్నలిస్టులు సత్ పుతే శ్రీనివాస్, నరేందర్, విన్సెంట్, పురుషోత్తం, చరణ్ గౌడ్, నరేందర్, రాజేందర్, సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా మే డే వేడుకలు



**ఎల్లారెడ్డిపేట, మే 01, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు రాచర్ల గొల్లపల్లి గ్రామంలో శుక్రవారం హమాలీ, సిఐటియూ, గ్రామపంచాయతీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 140వ కార్మిక దినోత్సవ వేడుకలు నిర్వహించారు. గొల్లపల్లి గ్రామంలో సర్పంచ్ కొండ రమేశ్ గౌడ్‌తో మే డే జెండా ఆవిష్కరణ చేయించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పాత బస్టాండ్‌లో మే డే సందర్భంగా తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియూ ఎల్లారెడ్డిపేట మండలశాఖ అధ్యక్షులు నారాపురం నర్సయ్య మే డే జెండా ఆవిష్కరణచేశారు. సిఐటియూ జిల్లా గౌరవ అధ్యక్షులు రాజయ్య మాట్లాడుతూ పారిశుద్య కార్మికులు, హమాలీ కార్మికులు, ఆటో కార్మికులు అందరు కూడా ఈ ప్రభుత్వాలు చేస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను ఖండించాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కార్మికులకు సరిగా జీవనోపాధి కల్పించాలని కోరుకున్నారు. అనంతరం ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు కానపురం లక్ష్మణ్ మాట్లాడుతూ కార్మికులందరికి సమాన హక్కులు, సమాన వేతనం కోసం పోరాటం చేసిన కార్మికులకు ఇప్పటివరకు వారి ఆశ నేరవేర్చలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించాలని కోరారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం కోసం ఎంతో మంది అమరవీరులైనరని ఆ వీరులకు జోహర్లు అర్పిస్తూ కార్మికుల చట్టాలను అమలు చేయాలన్నారు. కార్మికులు పెట్టిన డిమాండ్లను కూడా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు జక్కుల మహేందర్, మండల ప్రధాన కార్యదర్శి ఎస్ శ్రీనివాస్, ఉమెన్ రైట్స్ రాష్ట్ర వైస్ చైర్మన్‌లాలా, గ్రామ పంచాయతీ కార్మికులు పాటి శ్రీకాంత్, బాయికాడ లక్ష్మి, బండి గంగవ్వ, అందే ఎల్లవ్వ, అందె లక్ష్మి, పెద్దూరి పోసవ్వ, ఏర్పుల పద్మసాలి పద్మ, జల్లి శంకర్, జల్లి దేవవ్వ, నమిలికొండ బాలయ్య, నమిలికొండ నర్సయ్య, ఊసి రాజవ్వ, ఎల్లారెడ్డిపేట మండలంలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది, హమాలీ సంఘం, ఆటో యూనియన్ సంఘం, ఎల్లారెడ్డిపేట మండల సెస్ సిబ్బంది పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ల రద్దుకై ప్రతీ కార్మికుడు పోరాడాలి




## పుట్ట వరదయ్య

**బోధన్. మే 1 ( జనంసాక్షి ) :** ప్రపంచ కార్మికవర్గ పోరాటదినం 140వ మేడే ను పురస్కరించుకోని శుక్రవారం బోధన్ ఇఫ్టు కార్యలయం వద్ద ఎర్రజెండాను సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట వరదయ్యఆవిష్కరించారు. జెండావిష్కరణ అనంతరం వరదయ్య మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ల రద్దుకై పోరాటం చేయాలని కార్మిక లోకానికి పిలుపు ఇచ్చారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలనురద్దు చేసి కేంద్ర ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందన్నారు.కార్పొరేట్ వర్గాల ప్రయో జనాల కోసమే కార్మికచట్టాలను మార్చిందన్నారు. ప్రభుత్వరంగ పరిశ్రమలను ప్రైవేట్ పరం చేశారని విమర్శించారు. సమానపనికి సమానవేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.కనీసవేతనం 26 వేల రూపాయాలు కార్మికులకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఇఫ్టు జిల్లా ప్రధానకార్యదర్శి టి.సయిలు, తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ గంగాధర్ గౌడ్, రాజ్ కూమార్, వినోద్, బండారి గంగాధర్, సాయాగౌడ్, నారాయణ, శంకర్ గౌడ్, రాజేంధర్ గౌడ్, పల్లవి, శ్రీనివాస, వెంకట్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా మేడే వేడుకలు

## అన్ని దానాలకన్న అన్నదానం మిన్న

- ◆ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ
- ◆ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు



**సుల్తానాబాద్,ఏప్రిల్ 01(జనంసాక్షి) :** అన్ని దానాల కంటే అన్నదానం ఎంతో గొప్పదని సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు అన్నారు. సుల్తానాబాద్ పట్టణానికి చెందిన కందుకూరి పద్మ- ప్రకాశ్ రావు (పెద్దన్న)దంపతుల చిన్న కుమారుడు చిరంజీవి.కందుకూరి సాయి అఖిల్ (యు ఎస్, ఏ): పుట్టినరోజును పురస్కరించుకొని శుక్రవారం స్థానిక మానసిక వికలాంగుల కేంద్రంలోని వికలాంగులకు అన్నదానం, పండ్లు, స్వీట్లు, టవల్స్ పంపిణీ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా హాజరైన బిరుదు రాధాకృష్ణ, మినుపాల ప్రకాష్ రావు లు మాట్లాడుతూ పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాల సందర్భంగా హంగులు,ఆర్భాటాలకు పోకుండా పేదలకు,మానసిక వికలాంగులకు అన్నదానం చేయడం అభినందనీయ మన్నారు.ఇట్టి కార్యక్రమంలో కందుకూరి ప్రకాష్ రావు (పెద్దన్న), కౌన్సిలర్లు గాజుల రాజమల్లు, ఊట్ల వరప్రదీప్, మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్,స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్,సామల హరికృష్ణ, కొమురవెల్లి భాస్కర్, యేల్లె రాజు,యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.



# మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం

**ఎల్లారెడ్డిపేట, మే 01, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామంలో ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలలో ప్రతిభవంతులైన విద్యార్థులను గ్రామపంచాయతీ ఆవరణంలో సుమారు 15 మంది విద్యార్థులను శుక్రవారం గ్రామ సర్పంచ్ కొండ రమేశ్ గౌడ్ సన్మానించారు. గ్రామ సర్పంచ్ కొండ రమేశ్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు అందరు మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, మన గ్రామానికి మంచి పేరు తీసుకొని వచ్చినందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పై స్థాయి చదువులకు ఎలాంటి అడ్మిషన్ల పరంగా తన దృష్టికి తీసుకొని వస్తే స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు, ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి వారి తరుపున సాధ్యమైనంతవరకు సాయం చేస్తానని విద్యార్థులకు, తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. ఇంకా బాగా చదువుకొని ఉద్యోగాలు సాధించాలని, రాబోమే కాలం విద్యార్థులకు మీరు ఆదర్శంగా ఉండాలని సర్పంచ్ రమేశ్ గౌడ్ సూచించారు. గ్రామపంచాయతీలో ఎన్నడూ లేని విధంగా ఈసారి విద్యార్థులకు సన్మానం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ అభినందన సన్మాన కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, బిల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, పాలక వర్గం, వార్డు సభ్యులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతిక విధానాలతో వ్యవసాయం చేస్తే మంచి ఆదాయం

## వ్యవసాయ శాస్త్రవేత్తలు మాధవి, ప్రీతిక

**ఎల్లారెడ్డిపేట, మే 01, (జనంసాక్షి) :** వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతిక విధానాలు మేలైన యాజమాన్య పద్ధతులను పాటిస్తూ సాగు ఖర్చులను తగ్గించి అధిక ఫల సాయంతో మంచి ఆదాయాన్ని పొందవచ్చని శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు మాధవి, ప్రీతిక రైతులకు సూచించారు. ఎల్లారెడ్డిపేట గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట గ్రామ సర్పంచ్ నర్సింహులు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సాబేరా బేగం, మండల స్పెషల్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ అగ్రికల్చర్ ఆఫీసర్ అఫ్జల్ బేగం, సిరిసిల్ల వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. మాధవి, డాక్టర్ కె. ప్రీతిక, మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటల సాగులో యూరియా వినియోగాన్ని తగ్గించాలని రైతులకు సూచించారు. విచక్షణారహితంగా ఎరువులను, రసాయన ఎరువులను, పురుగు మందులను వాడవద్దని తద్వారా నేల, నీరు కలుషితమవుతుందన్నారు. మట్టి పరీక్ష ఆధారంగా ఎరువులను వాడి సాగు ఖర్చు తగ్గించుకోవచ్చని సేంద్రియ వ్యవసాయాన్ని చేపట్టడం ద్వారా ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను పొందవచ్చని అన్నారు. వరి పంటతో పాటు ఇతర పంటలైన చిరుధాన్యాలు జొన్న, సజ్జ, పప్పు ధాన్యాలు మినుము, పెసర, నూనే గింజల పంటలైన పొద్దు తిరుగుడు, వేరుశనగ, నువ్వులు వంటి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.



# ప్రజాపాలన ప్రగతిప్రణాళిక లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించిన భరోసా టీం



**పెద్దపల్లి,మే 01(జనంసాక్షి) :** గుండారం, కల్వచర్ల, రామగిరి, మండల సమక్య మరియు( వి ఓ/ సమావేశం నందు , భరోసా టీం అవగాహన సదస్సు నిర్వహించారు. రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝూ ఐపీఎస్ ఆదేశానుసారంగ గుండారం, రొంపికుంట గ్రామసభ నంధు ప్రజా పాలనా- ప్రగతి ప్రణాళిక (90 రోజుల ప్రణాళిక) లో బాగంగా భరోసా టీం, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రకరకాల పద్ధతుల్లో మాయమాటలు చెప్పి అమ్మాయిలను, మహిళలను మోసాలు చేస్తున్న నేటి కాలంలో నేరాల అదుపులో ప్రజలు కీలకపాత్ర పోషించాలని, , జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని వారు పేర్కొన్నారు.లింగ వివక్షత చూపించకుండా పిల్లల పెంపకం వుండాలని, బాల్య వివాహం ల నిర్మూలన గురించి,సైబర్ నేరాలు, మానవ అక్రమ రావణ మరియు మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన గురించి ఎవరైనా మాదక ద్రవ్యాలు తీసుకున్నట్లు తెలిసిన వెంటనే పోలీసు వారికీ సమాచార మివ్వాలని, సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలి వివరించారు. మనకు తెలియని నెంబర్స్ నుండి మహిళలకు ఇబ్బందులు గురైనప్పుడు, ఎవరైనా మహిళలపై అనుచితంగా అసభ్యంగా ప్రవర్తించినట్లయితే, పని ప్రదేశంలో వేధింపులు జరిపినా ధైర్యంగా పోలీస్ వారికి సమాచార అందించాలని సూచించారు.భరోసా సెంటర్ మరియు విధులు గురించి, మహిళలకు మరియు పిల్లలకు భరోసా సెంటర్ కల్పిస్తున్న సదుపాయాలు గురించి, ఫోక్స చట్టం గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో భరోసా ఇంచార్జ్ ఎస్ ఐ లావణ్య గ్రామ సర్పంచ్ మరియు వార్డు సభ్యులు కార్యదర్శులు మరియు భరోసా కో-అర్డినటార్ డకౌన్సలర్ కే ఆశ్రిత,,సపోర్ట్ పర్సన్స్ ఎండి ఆస్మా, కే స్వాతి,భారతి,తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న మోడీ సర్కారు

## అమరవీరుల త్యాగ స్ఫూర్తితో - 8 గంటల పని దినాన్ని కాపాడుకుందాం : సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్ర శేఖర్



**కామారెడ్డి ప్రతినిధి, మే 01 (జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లా కేంద్రంలో సీఐటీయు ఆద్వర్యంలో మేడే సందర్భంగా జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ...1886 లో చికాగో నగరంలోని హె మార్కెట్ వద్ద కార్మికులు 8 గంటల పని దినం కోసం ప్రదర్శన చేస్తుంటే పోలీసులు చేసిన కాల్పుల్లో ఏడుగురు కార్మికులు అమరులైన త్యాగ ఫలితంగా మే డే వచ్చిందని తెలిపారు. కానీ నేడు కేంద్రంలో ఉన్న బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను 29 చట్టాలను రద్దు చేసి కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకు అనుకూలముగా వారికీ లాభాలు కోసం 4 లేబర్ కోడ్స్ తెచ్చిందన్నారు. ఈ లేబర్ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు సంఘటితంగా పోరాడే హక్కు, సమ్మె చేసే హక్కు, సంఘం పెట్టుకునే హక్కు , బేరసారాలు చేసే హక్కు, కార్మికుల తొలగింపులు, ఉద్యోగం భద్రత ఇంకా అనేక కార్మికులు సౌకర్యాలు కోల్పోవడం జరుగుతుందన్నారు. బీజేపీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు పోరాటం చేయాలిసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సెక్రెటరీ ముధం అరుణ్ జిల్లా నాయకులు రాజనర్సు, మంద శ్రీనివాస్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రేణుక, సత్యం మున్సిపల్ నాయకులు మహబూబ్, సంతోష్, దీవెన వాటర్ వర్క్స్ నాయకులు ఆయాజ్, ప్రభాకర్, నర్సింగరావు గంగాధర్, ఖలీల్, శ్రీధర్ హమాలి సంఘం నాయకులు రమేష్ నర్సింలు స్వామి లింగం రాజేష్ గంగారాం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు జగదీశ్వర్ సాయిబాబా ఈశ్వర్ ఎల్ఐసి నాయకులు నర్సింగరావు, నర్సింలు, నయీం మెడికల్ రిప్రజెంటిటీవ్ నాయకులు రవీంద్ర చారి, మహేందర్ రెడ్డి, సంతోష్ ఇతర నాయకులు కార్మికులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రంలో అదనపు కలెక్టర్ పరిశీలన

**గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట మండలాల్లోని రైస్ మిల్లులో తనిఖీ**

గంభీరావుపేట మే (జనంసాక్షి)
గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ శుక్రవారం పరిశీలించారు. ముందుగా ధాన్యం కుప్పలు, వసతులు పరిశీలించి.. పలు సూచనలు చేశారు. ఇప్పటిదాకా ఎంత ధాన్యం వచ్చింది అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు.
అనంతరం గంభీరావుపేట మండలం లింగన్నపేటలోని శ్రీ వెంకటేశ్వర ఇండస్ట్రీస్, ఎల్లారెడ్డిపేట మండలం తిమ్మాపూర్ లోని శ్రీ సాయి ఇండస్ట్రీస్ మిల్లులో అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ధాన్యం దిగుమతి ఇతర అంశాలపై ఆరా తీశారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని వెంట వెంటనే దించుకొని లారీలు పంపాలని సూచించారు.



## ఘనంగా 'మే'డే వేడుకలు

**రామడుగు(జనంసాక్షి):**
అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా రామడుగు మండలం తిర్మలాపూర్ గ్రామంలో శుక్రవారం భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు అమోస్ ఎర్రజెండా ఎగుర వేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో స్థానిక సర్పంచ్మోడీ రవీందర్, ఉప సర్పంచ్ కట్ల రాములు, మాజీ ఎంపీటీసీ హనుమంతు ,జన సేన పార్టీ నాయకులు నర్సింబాబు వార్డు సభ్యులు తడగొండ త్రినాథ్ వర్మ, తడగొండ శేఖర్ , లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తడగొండ శంకర్, నౌండ్ల నాగరాజు,తది తరులు పాల్గొనారు.

## షానగర్‌లో ఉచిత వైద్య శిబిరం

### ప్రారంభించిన సర్పంచ్ శైలజ అశోక్ కుమార్

**రామడుగు(జనంసాక్షి):**
మండలంలోని షానగర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం మెడికవర్ ఆసుపత్రి వారి ఆధ్వర్యం లో వైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ గనుకొండ శైలజ అశోక్ కుమార్ ప్రారంభించారు. ప్రజలు వారి ఆరోగ్యం కోసం శ్రద్ధ వహించాలన్నారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేపించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ బి కళ్యాణ్ మాజీ సర్పంచ్ జి .అశోక్ కుమార్ ,ఉప సర్పంచ్ చిరుత అన్నయ్య , వాళ్లు సభ్యులు పర్లపల్లి సురేష్ కొత్త రమ్య అనిల్, ఎం తిరుపతి శ్రీధర్, రమేష్ మార్కెటింగ్ మేనేజర్ కర్ణాకర్ ఇంచార్జ్ రఘు తదితరులు పాల్గొన్నారు.





## జామియా మసీద్ కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ

**హాజరైన తెలంగాణ రాష్ట్ర వాక్స్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్**

**గంభీరావుపేట మే 01 ((జనంసాక్షి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని సయ్యద్ అహ్మతుల్లా హుస్సేన్ చేతుల మీద శుక్రవారం రోజు జామా మసీద్ లో కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ కుభూమి పూజ నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మసీద్ అనేది కేవలం ప్రార్ధన స్థలం మాత్రమే కాకుండా సామాజిక మతపరమైన కార్యక్రమములు కేంద్రంగా కూడా ఉంటుందని అన్నారు స్థిరమైన ఆదాయం చాలా అవసరం అని అందుకే ఈ కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ ప్రణాళిక రూపొందించాలని తెలిపారు దీని ద్వారా మసీదు ఖర్చులు నిర్వహణ ఇతర సేవా కార్యక్రమాలకు నిరంతరం ఆదాయం లభిస్తుందని ఈ ప్రాజెక్టు కొరకు తెలంగాణ వక్స్ బోర్డ్ తరఫున 50 లక్షల నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు దీనికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మైనార్టీ వ్యవహారాల మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ కి కృతజ్ఞతలు తెలిపారు తెలంగాణ ప్రభుత్వం మైనార్టీ అభివృద్ధికి కట్టుబడి ఉందని సమర్థంగా వినియోగించుకుంటామని దాని బలోపేతం చేయడంలో సామాజిక ఆర్థిక స్థితి కృషి చేస్తున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో మహమ్మద్ మహబూబ్, అలీ సయ్య ద్ గజూద్దీన్, జుబేర్, మహమ్మద్ అస్లాం, మొహమ్మద్ వాకిల్ మౌలాబి, సయ్యద్ యాసీన్ హుస్సేన్, మహమ్మద్ షోయబ్, మహమ్మద్ అమీర్ మహమ్మద్ అర్మాన్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మేడే వేడుకలు

- బకేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడుదాం
- కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడాలి
- కార్మికుల శ్రమను ప్రభుత్వాలు గుర్తించాలి

**కోనరావుపేట(జనంసాక్షి):**
కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడే వేడుకలు సిపిఐ(ఎం) పార్టీ నాయకులు, సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కొనరావుపేట మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో మేడే వేడుకలు కార్మిక సంఘాలు, అనుబంధ సంఘాలు, పలు రాజకీయ పార్టీల నాయకులతో కలసి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం), సిఐటియూ నాయకులు ఎర్రవెల్లి నాగరాజు, జవ్వాజి విమల, ఎగమంటి ఎల్లారెడ్డి మాట్లాడారు.. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్స్ రద్దుకై కలిసి పోరాడుదాం అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మాసం సురేష్, హమాలీ కార్మికులు ఎగదండి లక్ష్మణ్, కాయతి కరుణాకర్, ఎర్రవెల్లి అశోక్, సర్పంచ్ కుంటెల్లి నాగరాజు, ఉప సర్పంచ్ సాయి, వార్డు సభ్యులు, కార్యదర్శి అభిలాష్, మాజీ సర్పంచులు, కచ్చకాయల బాలై్రెడ్డి, ఉప్పల శంకర్, నాయకులు కచ్చకాయల మహేష్, మాసం సుమన్, కాశవేని మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## మండలవ్యాప్తంగాఅంతర్జాతీయ కార్మిక దినోత్సవం

### జెండాను ఆవిష్కరించిన కార్మికుల సంఘాల అధ్యక్షులు, గుడికడి కుమార్, బిక్షపతి, సిద్ధిరాములు, సెస్ సిబ్బంది...



**గంభీరావుపేట మే 01(జనంసాక్షి);**
గంభీరావుపేట మండల వ్యాప్తంగా ప్రపంచ కార్మిక మేడే దినోత్సవం ఘనంగా నిర్వహించారు, ఇందులో భాగంగా, భవన నిర్మాణ కార్మిక అధ్యక్షులు గుడికడి కుమార్, పారిశుద్ధ కార్మిక అధ్యక్షులు, బిక్షపతి, హోమాలి సంఘ అధ్యక్షులు అక్క పెల్లి సిద్ధిరాములు, పెయింటర్ అసోసియేషన్ అధ్యక్షులు కాడారి సత్యం సెస్ సిబ్బంది వారి వారి సంఘాలలో ప్రధాన కూడలిలో మే డే జెండా ఆవిష్కరణ చేసి శుభాకాంక్షలు తెలిపారు, వారు మాట్లాడుతూ కొందరు మహనీయులు తమ రక్తాన్ని చిందించి కొన్ని రోజులను చారిత్రాత్మక రోజులుగా మారుస్తారు. మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినం. చికాగోలో వున్న కొంతమంది రక్తతర్పణం చేసి కేవలం తమ దేశంలో వుండే కార్మికవర్గానికే కాకుండా ప్రపంచా నికంతటికీ కొత్త వెలుగును అందించారు.ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయంలో మేమూ మనుషులమే, మా శక్తికి కూడా పరిమి తులుం టాయి. ఈ వెట్టి చాకిరీ మేం చేయలేమని పని ముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడటం, చివరకు ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యజించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనం. 24 గంటలలో ఎనిమిది గంటలు పని, ఎనిమిది గంటలు విశ్రాంతి (రెస్టు), ఇంకా ఎనిమిది గంటలు రిక్రీయేషన్ అన్నవి ఈ పోరాటం ద్వారా సాధించు కున్నారు. ఇది పారిశ్రామిక యుగం ఏర్పడిన తర్వాత కలిగిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో, మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసాల చంద్రం, భవన కార్మిక సంఘాల, అధ్యక్షులు గుడికాడ కుమార్, ఉపాధ్యక్షులు సిరిపురం శంకర్, ప్రధాన కార్యదర్శి, మల్లేశం, కోశాధికారి శ్రీహరి, పారిశుద్ధ కార్మికుల అధ్యక్షులు బిక్షపతి, ఉపేంద్ర, కార్మిక సంఘ సభ్యులు, హమాలీ సంఘ అధ్యక్షులు సిద్ధి రాములు, సభ్యులు, పాల్గొన్నారు.

# కార్మిక సంక్షేమ పథకాలపై అవగాహన పెరగాలి

- కనీస వేతనాల చట్టం అమలు-కార్మికులకు అన్యాయం జరగకుండా చర్యలు
- సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన మే డే వేడుకల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్ డి. వేణు

**పెద్దపల్లి,మే 01(జనంసాక్షి) :**
కార్మిక సంక్షేమ పథకాలపై అవగాహన పెరగాలని అదనపు కలెక్టర్ డి. వేణు అన్నారు. శుక్రవారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ డి. వేణు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. వేణు మాట్లాడుతూ మే డే సందర్భంగా అన్ని ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి శాఖలో పనిచేసే ఉద్యోగులందరూ శ్రామికులేనని, మనందరం శ్రమజీవులమేనని పేర్కొన్నారు. శ్రామిక హక్కులు, ప్రయోజనాలు పోరాటాల ద్వారానే సాధ్యమయ్యాయని తెలిపారు. 1886లో చికాగోలో జరిగిన ఉద్యమాల అనంతరం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం ఏర్పడిందని చెప్పారు. భారతదేశంలో 1923 నుండి మే డే వేడుకలు నిర్వహిస్తున్నామని వివరించారు. జిల్లాలోని శ్రామిక సంఘాలకు కార్మిక శాఖ అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై మరింత అవగాహన కల్పించాలని కోరారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే కార్మికులకు కూడా ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా చూడాలని సూచించారు. కనీస వేతనాల చట్టాన్ని సమర్థంగా అమలు చేయాలని, జిల్లాలోని సింగరేణి, ఆర్ఎఫ్‌సీఎల్, ఎన్‌టీపీసీ, కేశోరం వంటి పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమం అనంతరం మే డే పురస్కారాలను కార్మికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక కమిషనర్ వెంకటరమణ, జిల్లా సహాయ కార్మిక అధికారి మొహమ్మద్ రఫీ,జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్,జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి,సంబంధిత శాఖల అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.





# బహుజన రాజ్యమే లక్ష్యం

## బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు విబ్రాం శేఖర్

**పెద్దపల్లి,మే 01(జనంసాక్షి) :**
స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడిచినా,పాలకులు మారినా అణగారిన వర్గాల తలరాతలు మారలేదని బహుజన సమాజ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు విబ్రాం శేఖర్ విమర్శించారు. పార్లమెంట్ ఇంచార్జి వరికిల్ల మల్లేష్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఇరికిల్ల రాజనర్సయ్య అధ్యక్షతన జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు విబ్రాం శేఖర్,వరంగల్ జోన్ -2 ఛీఫ్ జోనల్ ఇంచార్జ్ దాగిళ్ళ దయానంద రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు విబ్రాం శేఖర్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్, టీడీపీ పాలించినా,ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్,ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉన్నా దళితులు,బహుజనుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జరిగినట్లుగానే నేటికీ దళితులపై దాడులు,అత్యాచారాలు కొనసాగుతున్నాయని, దీనికి బహుజనులు పాలితులుగా ఉండటమే కారణమని పేర్కొన్నారు. బహుజనుల కష్టాలు తీరాలంటే రాజ్యాధికారం సాధించడం తప్ప మరో మార్గం లేదని,ఆ దిశగా కార్యకర్తలు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఉత్తరప్రదేశ్‌లో కాన్షీరామ్ అంబేద్కర్ ఆశయాలతో పేద ప్రజలకు ఓటు హక్కు విలువను ఎలాగైతే చాటిచెప్పారో,తెలంగాణలోనూ అదే ఒరవడిని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఎన్నికల్లో అగ్రవర్ణాల ధనబలాన్ని ఎదుర్కోవడానికి బహుజనుల వద్ద బలమైన సిద్ధాంతం,ఓటు బలం ఉన్నాయని గుర్తు చేస్తూ,తెలంగాణ ఉద్యమంలో ఎలాగైతే ధనం కంటే ప్రజల ఆకాంక్ష గెలిచిందో,రాబోయే రోజుల్లో బహుజన ఉద్యమం కూడా అలాగే విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే 2028 ఎన్నికల నాటికి తెలంగాణ రాష్ట్రంలో బీఎస్పీ జెండా ఎగురవేసి, బహుజన రాజ్యాన్ని స్థాపించడమే తమ లక్ష్యమని విబ్రాం శేఖర్ ప్రకటించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు నర్ల గోపాల్ యాదవ్. కార్యదర్శి నక్క తిరుపతి కోశాధికారి పులిపాక బొంద్యాలు మహిళా కన్వీనర్ అనిత,పెద్దపల్లి నియోజకవర్గం ఇంచార్జి సిపెల్లి కొమురయ్య,అధ్యక్షులు బొంకురి దుర్గయ్య,ఉపాధ్యక్షులు భూమయ్య, కోశాధికారి మల్లారపు రవి. పట్టణ అధ్యక్షురాలు రామిళ్ల శారద,నియోజకవర్గ స్థాయి బీఎస్పీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## పదవ తరగతి పరీక్షల ఫలితాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ

**సుల్తానాబాద్,ఏప్రిల్ 01(జనంసాక్షి) :**
మండలంలోని కనుకుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతిలో అత్యంత ప్రతిభ కనబరిచారని, సర్పంచ్ కర్రె కవిత కుమారస్వామి అన్నారు. పాఠశాలలో చదివి 500 కు పైగా మార్కులు పొందిన (4) నలుగురు విద్యార్థులను కనుకుల గ్రామపంచాయతీ సర్పంచ్ కర్రే కవిత కుమారస్వామి, ఉప సర్పంచ్ వడ్లకొండ వివేక్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీమతి రాధ వార్డు సభ్యులు మాచర్ల అశోక్ ఇతర పాలకవర్గ సభ్యులు, గ్రామపంచాయతీ ఆవరణంలో శాలువాలతో గణ సన్మానం చేశారు. గరిగంటి అనుశ్రీ 535 మార్కులతో ప్రథమ స్థానం, కంకణాల తేజస్విని 530 మార్కులతో ద్వితీయ స్థానం, మహమ్మద్ ఖాజా మోహియుద్దీన్ 522 మార్కులతో తృతీయ స్థానం, అనవేని సిరి 515 మార్కులతో నాలుగవ స్థానం పొందడం జరిగింది. వీరికి గ్రామ సర్పంచ్ కర్రే కవిత కుమారస్వామి ,గ్రామ ఉపసర్పంచ్ వడ్లకొండ వివేక్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాధా విద్యార్థులను శాలువాలతో సన్మానించడం జరిగింది. వార్డు సభ్యులు మాచర్ల అశోక్ మొదటి స్థానం పొందిన విద్యార్థికి ,1000/- ,రెండవ మూడవ స్థానములు పొందిన విద్యార్థులకు =ం .500/- చొప్పున నగదు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ కర్రే కవిత కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం ఎంతో గర్వకారణమని ఇటువంటి విద్యార్థులను ఉన్నత చదువులకు వెళ్లడానికి అన్ని విధాలుగా ప్రోత్సహించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని ప్రస్తుతం విదేశాలలో స్థిరపడినవారు, ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వారు, ప్రజాప్రతినిధులుగా ఉన్నవారు, సాఫ్ట్వేర్ రంగ నిపుణులు, ఇంకను ఉన్నత స్థానాలలో, ఉన్నత పదవులలో ఉన్నవారు జెడ్ పి హెచ్ ఎస్,కనుకుల పాఠశాల విద్యార్థులకు తగువిధముగా ప్రోత్సాహకాలు అందజేయాలని కోరారు,ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడానికి ఈ గ్రామము లోనీ బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని, 01,నుండి జరగనున్న బడిబాట కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటుగా తాము కూడా కనుకుల గ్రామంలోని ప్రతి ఇల్లు తిరిగి విద్యార్థుల నమోదును పెంచుతామని, ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కొరకు తాము అందరము సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య,పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ తెలుగు ఉపాధ్యాయులు పాలకవర్గ సభ్యులు,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే ఉత్సవాలు.. జెండా ఆవిష్కరించిన పాక మహేష్

**సుల్తానాబాద్,ఏప్రిల్ 01(జనంసాక్షి) :**
మే డే వేడుకలను మున్సిపల్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పాక మహేష్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపల్ అధ్యక్షులు న్యాతరి రమేష్,ఉపాధ్యక్షులు ఆరెపల్లి సురేష్, కార్యదర్శి మహం కాళీ మల్లేష్ ,నల్ల శ్రీనివాస్, సదానందం ,సుగుణ,నాతరి లక్ష్మి,ఆరేపల్లి రాజేశ్వరి, రాచకట్ల శ్రీను ,కల్వల శ్రీనివాస్ ,నర్సింగ్ , తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల కార్మిక సంఘాల నాయకుల సమావేశం

**పెద్దపల్లి,మే 01(జనంసాక్షి) :**
తెలంగాణ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా 206 ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మిక సంఘాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర కేంద్ర జే ఏ సీ ఉద్యోగులకు రావాల్సిన పీఆర్సీ, డీఏ, పెండింగ్ బిల్లులు, పాత పెన్షన్ మొదలగునవి సాధన కొరకై కార్యాచరణ ప్రకటించిన నేపథ్యంలో శుక్రవారం పెద్దపల్లి జిల్లా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మిక సంఘాల నాయకులందరూ సమావేశమై తేదీ 05.05.2026 (మంగళవారం) రోజున ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సామూహిక నిరాహార దీక్ష కు సంబంధించిన కార్యక్రమాలు, నిర్వహణ, కార్యాచరణ గురించి చర్చించి సమిష్టి నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఉద్యోగ సంఘాల జే.ఏ.సీ. ఛైర్మన్ ద పెద్దపల్లి జిల్లా టీఎన్జీఓ అధ్యక్షులు బొంకూరి శంకర్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా ఉద్యోగులందరూ మే 5 వ తేదీ జరిగే సామూహిక నిరాహార దీక్ష పాల్గొని ఉద్యోగ గొంతుకని రాష్ట్రనలుమూలలా వినిపించి రాష్ట్ర ప్రభుత్వం మన సమస్యలకు సానుకూల ప్రకటన చేసి అమలు జరిగే విధంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమం మన జిల్లా కలెక్టర్ కు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మిక సంఘాల నాయకులందరి సంతకాలతో ముందస్తుగా



రిప్రెసెంటేషన్ అందజేయడం జరిగిందని, కావున ఉద్యోగులందరూ ఈ దీక్షలో పాల్గొనగలరని, ఒక రోజు మొత్తం జరిగే ఈ దీక్షకు ఎండా కాలం పరిస్థితులకు అనుగుణంగా అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, తెలంగాణ ఉద్యమాన్ని మైమరిపించే విధంగా మన హక్కుల కోసం మాత్రమే చేసే ఈ ఉద్యమంలో ఉద్యోగస్తులందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ దీక్ష ద్వారా మనకు రావాల్సిన పీఆర్సీ అమలు, పెండింగ్ బిల్లుల విడుదల, తక్షణ నగదు రహిత ఆరోగ్య భద్రత, పాత పెన్షన్ అమలు లాంటి 4 ప్రధాన అంశాలతో పాటు పెండింగ్ లో ఉన్న 64 డిమాండ్లకి పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా పలు సంఘాల నాయకులు మాట్లాడుతూ అన్ని సంఘాల ఉద్యోగులు ఖచ్చితంగా పాల్గొంటారని, ఇది మన కోసం మనం చేసుకునే పోరాటం అని, ఉద్యోగులకు రావాల్సిన అన్ని రకాల భత్యాలు సకాలంలో అందిస్తే ఉద్యోగులకు ఇలా సమ్మెల అవసరమే లేకుండా ఇంకా స్ఫూర్తితో పనిచేస్తారని అభిప్రాయం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో టీ జీ ఓ సంఘ బాధ్యులు సాజిద్ అలీ, రవీంద్రనాథ్, టీఎన్జీఓ జిల్లా సంఘ బాధ్యులు శ్రీధర్, శిల్ప, ట్రెజరీ ఫోరమ్ తరఫున అయిరెడ్డి సందీప్ రెడ్డి, ప్రేమ్, స్వప్న ,వెటరినరీ ఫోరమ్ నుండి సౌమ్య, వివిధ టీచర్ల సంఘాల తరఫున మెరుగు సతీష్, గుర్రం శ్రీనివాస్ , ఎస్. రవీందర్, పుల్ల రాజేందర్, కనుగంటి శ్రీనివాస్, పంచాయితీ సెక్రిటరీ ల సంఘం తరఫున సంతోష్, నిశాంత్ , ఏ ఈ ల సంఘం తరఫున పూర్ణ చందర్, వినయ్, ఇరిగేషన్ తరఫున కొమురయ్య, రాజ ప్రసాద్, పరశురాములు, మెడికల్ ఫోరమ్ నుండి శ్రీనివాస్,లక్ష్మణ్, ప్రవీణ్,యునైటెడ్ ఫోరమ్ తరఫున ముస్తఫా లు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ మండలంలో చికాగో అమరవీరులను స్మరిస్తూ ఎగిరిన ఎర్రజెండా

**సుల్తానాబాద్,ఏప్రిల్ 01(జనంసాక్షి) :**
మే డే సందర్భంగా మండలంలోని తొగర్రాయిగ్రామంలో సర్పంచ్ చిలక స్రవంతి సతీష్ జెండా ఆవిష్కరించారు. అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించిన తొగర్రాయి సర్పంచ్ వార్డు చిలుక సతీష్, స్రవంతి,ఉపసర్పంచ్ అనిల్ అమరుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న హక్కుల రక్షణకై పోరాడాలని140 వ మే డే సందర్భంగా పిలుపునిచ్చారు. సుల్తానాబాద్ మండలంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా చికాగో అమరులకు నివాళులర్పించి ఎర్రజెండాలు ఎగరవేశారు. గర్రెపల్లి గొల్లపల్లి సాంబయ్య పల్లి ఐతరాజు పల్లి కదంబపూర్ తొగరాయ్ రేగడి మద్దికుంట మల్లయ్య పల్లి అల్లిపూర్ నారాయణపూర్7 యు కొదురుపాక రాకల్లోపల్లి 9సుగులంపల్లి సుల్తానాబాద్ లో చికాగో అమరులను స్మరిస్తూ వారి త్యాగాలను నెమరు వేసుకుంటూ మేడే కార్యక్రమాలు విజయవంతం చేశారు. తొగర్రాయి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మే డే జెండాను సర్పంచ్ చిలుక సతీష్ స్రవంతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హాజరైన డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ కడారి సునీల్ మాట్లాడుతూ, 1886లో చికాగో నగరంలో చిందిన నెత్తుటిలో చిరిగిన చొక్కాను ముంచి ఎత్తిన జెండా ఈ ఎర్రజెండా అని అన్నారు పని గంటలు తగ్గింపుకై కార్మికులకు గుర్తింపుకై వెట్టి చాకిరి విముక్తికై బానిస బతుకులకు చరమగీతం పాడిన రోజు మేడే అన్నారు ఆనాడు ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను నేటి పాలకవర్గాలు కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను 44 కోడ్లను నాలుగు కోట్లుగా కుదించి పని గంటల పెంపుకై పారిశ్రామికవేత్తలకు ఊడిగం చేయడానికి కంకణం కట్టుకుందన్నారు పోరాడి సాధించుకున్న హక్కుల రక్షణకై ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు ప్రపంచ కార్మికులు ఐక్యంగా పోరాడి వారి త్యాగాలతో సాధించుకున్న హక్కులు హరించడానికి కుట్రలు జరుగుతున్నాయన్నారు మే ఫస్ట్ లేకుండా చికాగో అమరులను స్మరించకుండా కుట్రలు జరుగుతున్నాయి అన్నారు కార్మిక వర్గం ఐక్యతతో



హక్కులు కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలలో జెట్టి సంపత్ శ్రీనివాస్ లచ్చయ్య రాజమల్లు,గోస్కుల సదయ్య,బండి రాజకుమార్,బొజ్జ రవి,మీనుగు సుధాకర్, కొమురయ్య, కనకయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మిక ప్రదర్శనలు చేశారు.





# క్రీడాకారిణి మహాలక్ష్మికి ఘన సన్మానం

సుల్తానాబాద్,ఏప్రిల్ 01(జనంసాక్షి) :
ఖేలో ఇండియా కోకో సెంటర్ సుల్తానాబాద్‌కు చెందిన రాష్ట్రస్థాయి క్రీడాకారిణి కాంపల్లి మహాలక్ష్మి పదవ తరగతి పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచింది. ఇటీవల విడుదలైన ఫలితాల్లో ఆమె తన పాఠశాలలో స్కూల్ ఫస్ట్ సాధించి ప్రతిభ చాటుకుంది. క్రీడల్లోనే కాకుండా విద్యలో కూడా మెరుగైన ప్రతిభ కనబరచడం ద్వారా మహాలక్ష్మి అందరి ప్రశంసలు అందుకుంది. రాష్ట్రస్థాయిలో పలుమార్లు కోకో క్రీడల్లో పాల్గొని తన ప్రతిభను నిరూపించిన మహాలక్ష్మిని ఖేలో ఇండియా కోకో సెంటర్ కోచ్ గెల్లు మధుకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె కృషిని కొనియాడుతూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటిఅన్నయ్య గౌడ్, పెద్దపల్లి జిల్లా డివైఎస్ఓ సురేష్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ముస్త్యా ల రవీందర్, స్పోర్ట్స్ సెక్రటరీ అమీర్ శెట్టి తిరుపతి, పెద్దపల్లి జిల్లా టగఫర్ సెక్రటరీ సంపత్ కుమార్ తదితరులు పాల్గొని మహాలక్ష్మిని అభినందించారు. విద్యా,క్రీడా రంగాల్లో సమానంగా రాణిస్తూ మహాలక్ష్మి ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు.





## ఎస్ఎస్సి ఫలితాల్లో ఐపీఎస్ పాఠశాల విద్యార్థుల అద్భుత ప్రతిభ

### - విద్యార్థుల అభినందించిన చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్,ప్రిన్సిపల్ కృష్ణప్రియ

**సుల్తానాబాద్,ఏప్రిల్ 01(జనంసాక్షి) :**
బుధవారం విడుదలైన ఎస్ఎస్సి ఫలితాల్లో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేశారు. మొత్తం 78 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా అందరూ ఉత్తీర్ణత సాధించడం విశేషం. వీరిలో 70 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించడం పాఠశాల ప్రతిష్టను మరింత పెంచింది. విద్యార్థుల్లో ఎ.సహస్ర 580 మార్కులతో ప్రథమ స్థానం, శ్రీవల్లి 578 మార్కులతో ద్వితీయ స్థానం, బ్లేస్సి 576 మార్కులతో తృతీయ స్థానం సాధించి ప్రతిభ చాటారు. ఈ విజయానికి ఉపాధ్యాయుల అంకితభావం, విద్యార్థుల కృషి ప్రధాన కారణమని చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ తెలిపారు. ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ పాఠశాలలో నాణ్యమైన బోధన, క్రమశిక్షణతో కూడిన విద్యా విధానం అమలు చేయడం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం సాధించిన విద్యార్థులను పుష్పగుచ్చాలతో సత్కరించి అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తూ, ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. అలాగే పాఠశాల విద్యా ప్రమాణాలను మరింత పెంపొందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమార్,ఆరిఫ్,తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

